RNI No. APTEL/2012/53127

TELANGANA VANI TELUGU DAILY

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక | The Voice of Telangana

Published From KARIMNAGAR, HYDERABAD, ADILABAD, NIZAMABAD, WARANGAL, KHAMMAM, NALGONDA,

సంపుటి: 16 | సంచిక: 22 | ఎడిటర్ : జేరిపోతుల సంపత్, కరీంనగర్ | శనివారం 25-4-2026 | పేజీలు: 8 | వెల: రూ. 2.00

తెలంగాణ వాణి TELANGANA VANI TELUGU DAILY తెలుగు దినపత్రిక R N I No. APTEL/2012/53127 The Voice of Telangana

విలేకరులు కావలెను

తెలంగాణ వాణి దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.

9182328292



## చర్చలతోనే పరిష్కారం..

### ప్రాణాలు తీసుకోవద్దు

- మంత్రుల బృందంతో జేఏసీ నేతల భేటీ
- శంకర్ గౌడ్ మృతిపట్ల మంత్రులు, జేఏసీ నేతల సంతాపం
- 29 అంశాలకు సానుకూలంగా ఉన్నట్లు తెలిపిన మంత్రులు
- ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ

**హైదరాబాద్** తెలంగాణలో ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మె మూడవ రోజుకు చేరుకుంది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన సచివాలయంలో ఆర్టీసీ జేఏసీ నేతలతో మంత్రుల బృందం భేటీ అయింది. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, వివేక్, అడ్లూరి లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ భేటీకి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రత్యేక సీఎస్ వికాస్ రాజ్ కూడా హాజరయ్యారు. వరంగల్ జిల్లా నర్సంపేట డిపోకు చెందిన డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి పట్ల మంత్రులు, జేఏసీ నేతలు సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని మంత్రులు భరోసా ఇచ్చారు. ఏ కార్మికుడు కూడా ఆవేశంతో అనాలోచిత నిర్ణయం తీసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలన్నింటిని తక్షణమే అమలు చేయాలని జేఏసీ నేతలు పట్టుబట్టారు. కార్మికులు లేవనెత్తిన 32 డిమాండ్లలో 29 అంశాలకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని మంత్రులు తెలిపారు. మిగిలిన మూడు అంశాలపై అధ్యయనం కోసం కొంత సమయం కావాలని అన్నారు. అయితే ఏయే డిమాండ్లు ఎప్పటిలోగా అమలు చేస్తారో లిఖితపూర్వక హామీ ఇవ్వాలని జేఏసీ నేతలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ సమస్యలు ఎంత క్లిష్టమైనా చర్చల ద్వారానే పరిష్కరించుకోవాలని, ప్రాణాలు తీసుకోవడం సరైన నిర్ణయం కాదని హితవు పలికారు. ఇది మనందరి 'ప్రజా ప్రభుత్వం' అని, ఎవరినీ శత్రువులుగా చూసే స్వభావం తమకు లేదని స్పష్టం చేశారు. గత పదేళ్లలో ఆర్టీసీ చిన్నాభిన్నమైందని, అప్పట్లో కార్మికుల పట్ల పాలకులు కఠినంగా వ్యవహరించారని అన్నారు. తాము అలా చేయబోమని భరోసా ఇచ్చారు. వివిధ రాష్ట్రాల ఎన్నికల ప్రచారం, ఇతర ప్రభుత్వ పనుల వల్ల తాము బిజీగా ఉన్న సమయంలో అకస్మాత్తుగా సమ్మె నిర్ణయం తీసుకోవడం వల్లే శంకర్ గౌడ్ ను కోల్పోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీని బలోపేతం చేసి, కార్మికుల సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# పక్కా ప్లాన్‌తో కవిత



**హైదరాబాద్,** కల్వకుంట్ల కవిత.. మాజీసీఎం కేసీఆర్ తనయగా.. రాజకీయాల్లోకి అడుగు పెట్టిన ఆమె.. ఎంపీగా, ఎమ్మెల్సీగా వ్యవహరించారు. ఇక, ఆ పార్టీతో తెగతెంపులు చేసుకున్నాక.. రెండు రోజుల్లో కొత్తపార్టీకి కూడా రెడీ అయ్యారు. అయితే.. తండ్రి నుంచి తెచ్చుకున్న వారసత్వమో.. లేక స్వతహాగానే.. సంపాయించుకున్న పొలిటికల్ తెలివి తేటలో మొత్తంగా.. ఏదేమైనా.. పార్టీ పెట్టకుండానే.. రాజకీయంగా పరుగులు పెడుతున్నారు. ఏ క్షణాన ఏ పార్టీ నుంచి ఎవరికి స్వాగతం పలుకుతారో.. అన్న చర్చ తెరమీదకు వచ్చిందంటే.. కవిత దూకుడు ఏ రేంజ్‌లో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఖమ్మం జిల్లా నుంచి ఆదిలాబాద్ జిల్లా వరకు కూడా ఇటు బీఆర్ఎస్, అటు కాంగ్రెస్‌కు బలమైన కేడర్ ఉంది. నాయకులు కూడా ఉన్నారు. ఇదేసమయంలో అసంతృప్తితో రగిలిపోతున్న నాయకులకు కూడా కొదవలేని జిల్లాలు కూడా ఉన్నాయి. ఈ నేపథ్యంలో అసంతృప్త నాయకులకు కవిత ఆహ్వానాలు పలుకుతున్నారు. ఖమ్మం జిల్లాలో పార్టీలు మారి.. బీఆర్ ఎస్‌లో చేరిన నాయకులు.. తర్వాత కాలంలో పెద్దగా గుర్తింపు పొందలేదు. గత ఎన్నికల్లో టికెట్లు కూడా కోల్పోయారు. ఇప్పుడు అలాంటి వారికి కవిత పెట్టబోయే పార్టీ తురుపు ముక్కగా మారింది. మరోవైపు.. కవితకు వీరే పెద్దదిక్కుగా కూడా మారుతున్నారు. ఆదిలాబాద్‌కు చెందిన మాజీ ఎమ్మెల్యే బోథ్ నియోజకవర్గానికి చెందిన రాథోడ్ బాపూరావు ఇటీవ లేకవిత సమక్షంలో జాగృతి కండువా కప్పుకొన్నారు. నిజానికి సీనియర్ నాయకుడిగా పేరున్న బాపూరావుకు.. గిరిజన సామాజిక వర్గంలో బలమైన కేడర్ ఉంది. గతంలో కాంగ్రెస్ తర్వాత.. బీఆర్ ఎస్.. గత ఎన్నికలకు ముందు బీజేపీ లో చేరిన ఆయన.. తిరిగి మళ్లీ కాంగ్రెస్‌లోకి వచ్చారు. పార్టీ అధికారంలో ఉన్నా.. కూడా ఆయనకు గుర్తింపు లేదన్న కారణంతో.. ఇప్పుడు కవిత కు జై కొట్టారు. ఇలాంటి వారి వల్ల తన పార్టీతొందరగా పుంజుకుంటుందన్న ఉద్దేశంతో కవిత సైతం ఆయనకు స్వాగతం పలికారుఈయన ఒక్కరే కాదు.. జిల్లాలోని పలువురు మాజీ బీఆర్ ఎస్ నాయకుల నుంచి ప్రస్తుత కాంగ్రెస్ నాయకుల వరకు కూడా కవిత ఇంటికి క్యూకట్టారని జాగృతి నాయకులు చెబుతున్నారు. ఇక, ఖమ్మంలో మాజీ ఎమ్మెల్యే.. ఒకప్పుడు కాంగ్రెస్‌లో ఉండి.. తర్వాత బీఆర్ ఎస్‌లోకి చేరిన ఉపేంద్రరెడ్డి సైతం కవితకు టచ్‌లోకి వచ్చారు. ఈయన కూడా బలమైన కేడర్ ఉన్న నాయకుడే. పార్టీ ప్రారంభం కాగానే..కండువా కప్పుకొనేందుకు రెడీ అయ్యారు. ఇక, ఈయనతో పాటు.. ఖమ్మానికి చెందిన సీనియర్‌నాయకుడు, మాజీ మంత్రి ఒకరు రెడీగా ఉన్నారన్న చర్చ సాగుతోంది. పార్టీ ప్రారంభించనున్న వేదికపైనే

2లో..

## 2011 మిలియన్ మార్చ్ కేసులను

# కొట్టివేసిన హైకోర్టు

### – కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులకు బిగ్ రిలీఫ్



**హైదరాబాద్** బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, మాజీమంత్రి,బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావులకు తెలంగాణ హైకోర్టులో భారీ ఊరట లభించింది. సుదీర్ఘ కాలంగా వెంటాడుతున్న కేసును తెలంగాణ హైకోర్టు శుక్రవారం కొట్టివేసింది. తెలంగాణ ఉద్యమ సమయంలో దాదాపుగా 15 ఏళ్ల క్రితం నమోదు అయిన కేసులను తెలంగాణ న్యాయస్థానం కొట్టి వేసింది. వివరాల్లోకి వెళ్తే 2011లో తెలంగాణ మలిదశ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న సంగతి తెలిసిందే. తెలంగాణ మలిదశ ఉద్యమంలో భాగంగా 2011 మార్చి 10న హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై మిలియన్ మార్చ్‌కు పిలుపునిచ్చారు. ఈ మిలియన్ మార్చ్‌లో ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విధించిన ఆంక్షలను ధిక్కరించి 'మిలియన్ మార్చ్' నిర్వహించడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించారన్న ఆరోపణలతో నాడు కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు సహా పలువురు కీలక నేతలపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ కేసులపై అప్పటి నుంచి విచారణ జరుగుతుంది. అయితే శుక్రవారం కూడా విచారణ జరిపిన హైకోర్టు ఈ కేసుపై కీలక వ్యాఖ్యలు చేసింది.

రాజకీయ కారణాలతో, ఉద్యమ సమయంలో నమోదైన ఈ కేసులను కొనసాగించాల్సిన అవసరం లేదని భావిస్తూ వాటిని కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## అకృత్యాల నుంచి ఆడబిడ్డలకు

# విముక్తి కల్పిస్తాం

### బెంగాల్ మహిళలకు ప్రధాని మోదీ హామీ



**కోల్కతా** బెంగాల్లో బీజేపీ పార్టీకి ఓటు వేస్తే, ఆడబిడ్డలపై టీఎంసీ ప్రభుత్వం కొనసాగిస్తున్న అకృత్యాల నుంచి విముక్తి కల్పిస్తామని ప్రధాని నరేంద్ర మోదీ హామీ ఇచ్చారు. బెంగాల్ రెండో దశ ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో బీజేపీకి మద్దతు తెలపాలని ఆ రాష్ట్ర మహిళా ఓటర్లకు ఆయన విజ్ఞప్తి చేశారు. మహిళలు రాత్రిపూట బయటకు రావద్దని బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలను కూడా ప్రధాని మోదీ తీవ్రంగా తప్పుబట్టారు. దేశాన్ని ఉలిక్కిపడేలా చేసిన ఆర్జీ కర్ మెడికల్ కాలేజ్ హత్యాచారం ఉదంతాన్ని ప్రస్తావిస్తూ, ఆ ఘోరమైన నేరానికి టీఎంసీ పార్టీయే బాధ్యత వహించాలని మోదీ అన్నారు. బాధితురాలి తల్లిని తమ పార్టీ అభ్యర్థిగా ప్రకటించినట్లు ఆయన వెల్లడించారు. బెంగాల్ మహిళా శక్తిపై తనకు పూర్తి నమ్మకం ఉందని, వారు 21వ శతాబ్దపు బెంగాల్ కొత్త చరిత్రను రాస్తారని మోదీ ధీమా వ్యక్తం చేశారు. "బంగాల్ మహిళా శక్తిని నేను చూస్తున్నాను. వారు 21వ శతాబ్దపు బెంగాల్ నవ చరిత్రను రాయనున్నారు. ఇకపై మేము టీఎంసీ ప్రభుత్వాన్ని మార్చితీరుతాం, ఇకపై మేము దానిని సహించమని బెంగాల్లోని ప్రతి మహిళ చెబుతోంది. బెంగాల్లోని ప్రతి ఆడబిడ్డకు నేను హామీ ఇస్తున్నాను. బీజేపీ మీ కలలను కలుషితం కానివ్వదు" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. "బెంగాల్ రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, మహిళలకు భద్రత కల్పిస్తాం. తప్పు చేసిన వారు శిక్షించబడతారు. మే 4న బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, ప్రతి అన్యాయం, ప్రతి అకృత్యంపై ఫైళ్లు తెరుస్తాం. ఇది మోదీ గ్యారెంటీ" అని అన్నారు. 'బెంగాల్లోని ప్రతి సోదరి, కుమార్తె కలలను నెరవేర్చడానికి, వారి జీవితాలను సులభతరం చేయడానికి బీజేపీ కట్టుబడి ఉంది. బంగాల్ సోదరీమణులకు బీజేపీ నేరుగా ఇచ్చే వాగ్దానం ఏమిటంటే, బీజేపీ మీకు భద్రత ఇస్తుంది. గౌరవం ఇస్తుంది. బీజేపీతోనే మీకు ఐశ్వర్యం లభిస్తుంది.

2లో..

# ఆప్‌లో తిరుగుబాటు

- బీజేపీలో విలీనమైన రాజ్యసభ సభ్యుల బృందం
- రాజ్యాంగ నిబంధనల రక్షణతో విలీనం
- ఆప్ దారి తప్పిందన్న రాఘవ్ చద్దా



**న్యూఢిల్లీ** అరవింద్ కేజ్రీవాల్ నాయకత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)లో ముసలం పుట్టింది. ఇటీవల రాజ్యసభలో ఆప్ డిప్యూటీ లీడర్ పదవి నుంచి తొలగింపునకు గురైన యువ ఎంపీ రాఘవ్ చద్దా బీజేపీలో చేరబోతున్నట్టు ప్రకటించారు. ఆప్ ప్రస్తుతం అవినీతిపరుల చేతుల్లో ఉందని, ఎంతో కష్టపడి పార్టీని పైకి తీసుకొచ్చామని చద్దా విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షాల నాయకత్వంలో పనిచేయనున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఆయన సహా ఏడుగురు ఎంపీలు బీజేపీలో చేరనున్నట్టు వెల్లడించారు. రాజ్యసభలోని ఆప్ ఎంపీలో మూడింట రెండొంతుల మంది పార్టీని వీడుతున్నారు. ఆప్ పార్లమెంటరీ పార్టీని బీజేపీలో విలీనం చేయనున్నారు.రాఘవ్ చద్దా , సందీప్ పాఠక్, అశోక్ మిట్టల్‌లు పార్టీని వీడి బీజేపీలో చేరనున్నట్లు ప్రకటించడం గమనార్హం. ఈ పరిణామం అరవింద్ కేజ్రీవాల్‌కి పెద్ద ఎదురుదెబ్బగానే చెప్పుకోవాలి. ఇటీవలే డిప్యూటీ లీడర్ పదవి నుంచి రాఘవ్ చద్దాను తొలగించి ఆయన స్థానంలో అశోక్ మిట్టల్‌ను నియమించారు. అశోక్ మిట్టల్ కూడా కేజ్రీకి హ్యాండిచ్చి, బీజేపీలో చేరుతుండటం గమనార్హం. రాజ్యసభలో ఆప్‌కి మొత్తం 10 మంది ఎంపీలు ఉండగా ఇప్పటికే హర్భజన్ సింగ్, స్వాతి మలివాల్‌లు పార్టీకి దూరమయ్యారు. బీజేపీలో విలీనమవుతున్న ఎంపీలలో హర్భజన్ సింగ్, స్వాతి మాలివాల్ ఉన్నారని, మరో నలుగురు రాజిందర్ గుప్తా, విక్రమ్ సింగ్ సాహ్నీ, అశోక్ మిట్టల్, సందీప్ పాఠక్‌ల పేర్లను చద్దా వెల్లడించారు. "నేను నా జీవితంలోని 15 ఏళ్లు

2లో..

## తెలంగాణలో ఐపీఎస్ అధికారుల బదిలీ

### – హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా శిఖాగోయల్

2లో..



# పంజాబ్‌లో 'ఆపరేషన్ లోటస్' అమలు చేశారు

### – రాఘవ్ చద్దా ఫిరాయింపుపై కేజ్రీవాల్ తొలి స్పందన



**న్యూఢిల్లీ** రాజ్యసభ ఎంపీ రాఘవ్ చద్దా నేతృత్వంలో ఏడుగురు పార్లమెంట్ సభ్యులు పార్టీని వీడటం ఆమ్ ఆద్మీ పార్టీలో (ఆప్) పెను దుమారం రేపింది. పార్టీ మారుతున్న వారిపై ఆప్ తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. వారిని 'ద్రోహులు'గా అభివర్ణిస్తూ, పంజాబ్ ప్రజలు ఈ వెన్నుపోటును ఎప్పటికీ మర్చిపోరని, క్షమించరని స్పష్టం చేసింది. ఈ మొత్తం వ్యవహారం వెనుక బీజేపీ హస్తం ఉందని ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ నుంచి పంజాబ్ సీఎం భగవంత్ మాన్ వరకు అందరూ ఆరోపించారు. "పంజాబీలకి బీజేపీ మరోసారి వెన్నుపోటు పొడిచింది" అని కేజ్రీవాల్ ఒకే వాక్యంలో తీవ్రంగా వ్యాఖ్యానించారు. రాజ్యసభలో ఆప్ నేత సంజయ్ సింగ్ మాట్లాడుతూ పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల ముందు కేంద్ర హోంమంత్రి అమిత్ షా నేతృత్వంలో బీజేపీ 'ఆపరేషన్ లోటస్'ను అమలు చేసిందని సంచలన ఆరోపణలు చేశారు.

పార్టీ మారిన ఎంపీలను 'ద్రోహులు'గా పేర్కొంటూ, "ఆమ్ ఆద్మీ పార్టీకి, పంజాబ్ ప్రజలకు ఎప్పుడు ద్రోహం జరిగినా, ప్రజలు దానికి తగిన బుద్ధి చెప్పారు. ఈ ద్రోహానికి, మోసానికి కూడా పంజాబ్ ప్రజలు సరైన సమాధానం ఇస్తారు" అని సంజయ్ సింగ్ అన్నారు. "పంజాబ్ రైతులకు వ్యతిరేకంగా మూడు వివాదాస్పద వ్యవసాయ చట్టాలు చేసిన పార్టీలో చేరి నిజాయతీ కోసం

2లో..

తెలంగాణ వాణి

శనివారం, ఏప్రిల్ 25, 2026

# ఆర్టీసీ కార్మికుల సమ్మె పై ప్రభుత్వం మొండి వైఖరి వీడాలి

- డ్రైవర్ శంకర్ గౌడ్ కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించాలి
- ఆత్మహత్యలు వద్దు.. పోరాడి సాధించుకుందాం
- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు
- కార్మికుల సమ్మెకు మద్దతుగా సిపిఐ ఆధ్వర్యంలో భారీ రాస్తారోకో



**హనుమకొండ :** ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని,సమ్మె పై మొండి వైఖరి వీడాలని,ఈ విషయంలో సమ్మెపై ముఖ్యమంత్రి జోక్యం చేసుకోవాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు హనుమకొండలోని కాళోజి సెంటర్ లో ఆర్టీసీ కార్మికుల సమస్యలపై ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో భారీ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం గతంలో ఇచ్చిన ఎన్నికల హామీ మేరకు ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో కార్మికుల పక్షాన నిలబడి పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆర్టీసీ కార్మిక, ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మెకు సిపిఐ సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు తెలిపారు. ప్రభుత్వం గతంలో ఇచ్చిన ఎన్నికల హామీ మేరకు ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని కోరారు.ట్రేడ్ యూనియన్లపై ఆంక్షలు ఎత్తివేసి గుర్తింపు సంఘం ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు. ఆగిపోయిన రెండు వేతన సవరణలను తక్షణమే అమలు చేయాలని కోరారు. ఆర్టీసీ ప్రయాణికుల సౌకర్యార్థం కొత్త బస్సులను తక్షణమే కొనుగోలు చేయాలన్నారు. కార్మికుల ఐక్య పోరాటంతోనే హక్కుల సాధన సాధ్యం అని, సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపారు. ప్రైవేటు డ్రైవర్ల ప్రయోగం ప్రజల ప్రాణాలతో చెలగాటమేనని, సమ్మెను అణచివేసేందుకు ప్రయాణికుల ప్రాణాలను పణంగా పెడుతున్న ప్రభుత్వం వైఖరి మార్చుకోవాలని అన్నారు. ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం, ఉద్యోగ భద్రత, వేతన సవరణ, ఖాళీ పోస్టుల భర్తీ, కార్మికులకు సంబంధించిన సంక్షేమ చేశారు గత ఎన్నికల సందర్భంగా రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయాలని, ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, అదేవిధంగా ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్ గ్రెషియో ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఆర్టిసి కార్మికులు తమ సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గమని, ఆత్మహత్యలు పరిష్కారం కాదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ రాస్తారోకో కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, జిల్లా నాయకులు ఎన్ ఎ స్టాలిన్, వుట్కూరి రాములు, కర్రే లక్ష్మణ్, ఎదునూరి వెంకట్రాజం, కొట్టేపాక రవి, వేల్పుల సారంగపాణి, గుంటీ రాజేందర్, అలువాల రాజు, పొనుగోటి రామ్ గోపాల్ చారి, పూజారి అమృతయ్య, కట్కూరి కృష్ణ, మామునూరి దామోదర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఆత్మహత్యలొద్దు.. తెగించి పోరాడుదాం

- ఆర్టీసీ కార్మికులతో తగవుపెట్టుకుంటే పతనం తప్పదు - యూనియన్లంటే పాలకులకు భయమెందుకు
- ప్రజారవాణాను ప్రైవేటీకరించేందుకు ప్రభుత్వం కుట్ర - చట్టపరమైన సమ్మెపై నిర్బంధాలు ఆపండి
- డిమాండ్లు పరిష్కరించేవరకు ఆర్టీసీ కార్మికులకు అండగా ఉంటాం - శంకర్ గౌడ్ మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి
- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**కొత్తగూడెం** సమస్యల పరిష్కారం కోసం ప్రాణాలు తీసుకోవద్దని, ఆత్మహత్యలు సమస్యకు పరిష్కారం కాదని, తెగించి పోరాడి హక్కులను సాధించుకుందామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన సమ్మె శుక్రవారం నాటికి మూడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా బస్టాండ్ ఔట్ గేట్ నుంచి ఇన్ గేట్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించి బస్టాండు రోడ్డుపై ధర్నా చేపట్టారు. ధర్నాలో పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ కార్మికులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వానికైనా పతనం తప్పదని, ఆర్టీసీ కార్మికులతో తగవుపెట్టుకోవడం పాలకుల వినాశనానికి నాంది పలికే ప్రమాదం ఉందని, గత ప్రభుత్వ తప్పిదమే ప్రస్తుత ప్రభుత్వం చేస్తోందని విమర్శించారు. కార్మిక యూనియన్లంటే పాలకులకు ఎందుకు అంత భయమని, హక్కుల కోసం పోరాడే గొంతులను నొక్కేయాలని చూడటం ప్రజాస్వామ్య విరుద్ధమని మండిపడ్డారు. ప్రజారవాణా వ్యవస్థను నిర్వీర్యం చేసి, కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు ప్రభుత్వం కుట్ర పన్నుతోందని, అందులో భాగంగానే ప్రైవేటీకరణ దిశగా అడుగులు వేస్తూ కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం, ట్రేడ్ యూనియన్లపై ఆంక్షలు ఎత్తివేత, గుర్తింపు సంఘం ఎన్నికలు, వేతన సవరణ, పనిభద్రత, బకాయిలు, పనిభద్రత, కొత్తబస్సుల కొనుగోలు తదితర డిమాండ్లు ప్రభుత్వానికి సాధ్యం కానివికాదని పేర్కొన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ చట్టబద్ధంగా సమ్మె చేస్తుంటే అరెస్టులు, అక్రమ నిర్బంధాలు ఎందుకు విధిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం తన మొండివైఖరిని వీడకుండా రాష్ట్రంలో ఎమర్జెన్సీ తరహా పరిస్థితులను తీసుకొస్తోందని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించి, సమ్మెను నివారించాలని డిమాండ్ చేశారు. డిమాండ్లు నెరవేరే వరకు తాము ఆర్టీసీ కార్మికులకు పూర్తి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్మికుడు శంకర్ గౌడ్ మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని, తక్షణమే ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నిర్బంధాలు పెరిగే కొద్దీ ఉద్యమం మరింత ఉధృతమవుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కందుల భాస్కర్, కంచర్ల జమలయ్య, సలిగంటి శ్రీనివాస్, మిర్యాల రంగయ్య, ఎస్ కె ఫహీమ్, జిల్లా సమితి సభ్యులు వంగ వెంకట్, కె రత్నకుమారి, నేరెళ్ల రమేష్, భూక్యా శ్రీనివాస్, రమణమూర్తి,, నాయకులు ఎర్రబెల్లి శంకర్, గుమ్మడెల్లి దుర్గయ్య, నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు, యూసుఫ్, సత్యనారాయణాచారి, షాహీన్, కైసర్, మేదిని లక్ష్మి, షమీమ్ తదితరులు పాల్గొన్నారు.



## వేములవాడ రాజన్న ఆలయంలో..

# డీజీపీ ప్రత్యేక పూజలు




**వేములవాడ** వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయాన్ని డీజీపీ శివధర్ రెడ్డి శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.డీజీపీ ఆలయ వసతి గృహానికి చేరుకున్న వెంటనే పోలీస్ బృందం గౌరవ వందనం గార్డ్ ఆఫ్ ఆనర్, సమర్పించింది. అనంతరం ఆలయంలోకి ప్రవేశించిన ఆయనకు ఆలయ అర్చకులు, వేద పండితులు స్వస్తి వాచకంతో ఘనంగా స్వాగతం పలికారు.తరువాత స్వామివారి మండపంలో అర్చకులు వేద పండితులు తీర్థ ప్రసాదం అందజేసి ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా ఆలయ డీఈఓ భాస్కర శర్మ స్వామివారి శేష వస్త్రం,లడ్డు ప్రసాదం చిత్రపటాన్ని డీజీపీకి అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లా ఎస్పీ శ్రీ మహేష్ బి గీతే, వేములవాడ ఆర్డీవో రాధాబాయి, వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు, ఆలయ ఏఈఓ జి. అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి సబిత అరెస్టు

**జనగామ** ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ రెచ్చగొట్టే విధానం వల్ల నర్సంపేటలో ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ పార్థివ దేహానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించడానికి వెళ్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎంపీలు వినోద్ కుమార్, మాలోత్ కవిత లను పోలీసులు అరెస్టు చేసి జనగాం రూరల్ పోలీస్ స్టేషన్ తరలించారు. వారిని వెంటనే విడుదల చేయాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించి నిరసనకు దిగారు.

## ఈ రోల్ మ్యాపింగ్‌లో

# సహకరించండి

### - ఓటర్లను కోరిన తహసీల్దార్



**చుంచుపల్లి** మండలంలో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ ) భారత్ ఎన్నికల సంఘం ద్వారా కార్యక్రమం అమలు జరుగుతోందని చుంచుపల్లి తహసీల్దార్ కూచిపూడి నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి బూత్ లెవల్ ఆఫీసర్ (బిఎల్ఓ) తమ పరిధిలోని ఓటర్ల వివరాలను సమగ్రంగా పరిశీలించి "ఈ-రోల్ మ్యాపింగ్" ప్రక్రియను తప్పనిసరిగా పూర్తి చేయాలని సూచించారు. ఈ ప్రక్రియలో భాగంగా 2002 ఓటరు జాబితాను ప్రామాణికంగా తీసుకుని ప్రతి ఓటరు వివరాలను నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే, ప్రతి కుటుంబానికి సంబంధించిన సభ్యుల వివరాలను కుటుంబ మ్యాపింగ్ కింద నమోదు చేయడం కూడా ఈ కార్యక్రమంలో ముఖ్య భాగమని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో మండలంలోని ప్రజలందరూ తమకు సంబంధించిన బిఎల్ఓలను సంప్రదించి తమ ఓటరు వివరాలు, కుటుంబ సభ్యుల వివరాలు సక్రమంగా నమోదు చేయించుకోవాలని తహసీల్దార్ కోరారు. ప్రతి ఓటరు ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొనడం ద్వారా భవిష్యత్ ఎన్నికల కోసం ఖచ్చితమైన ఓటరు జాబితా సిద్ధం కావడానికి సహకారం అందిస్తారని చెప్పారు. చుంచుపల్లి మండల పరిధిలోని 18 పంచాయతీలలో ఉన్న 41 పోలింగ్ స్టేషన్ల పరిధిలోని ఓటర్లు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, వార్డ్ సభ్యులు ఈ కార్యక్రమానికి పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. మండలంలోని ప్రతి ఓటరు ఈ రోల్ మ్యాపింగ్ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని అధికారులు పిలుపునిచ్చారు.

# పక్కా ప్లాన్‌తో కవిత

కవిత బలమైన 10 మంది నాయకులకు కండువా కప్పేలా ప్లాన్ చేశారని జాగృతి నేతలు చెబుతున్నారు. ప్రస్తుతం వారితో చర్చలు కూడా పూర్తయ్యాయని, పార్టీ ఆవిర్భావం రోజు.. వారికి వేదికపైనే తీర్థం ఇవ్వనున్నారని అంటున్నారు. వీరిలో కాంగ్రెస్.. బీఆర్ ఎస్ నాయకులు కూడా ఉన్నారని చెబుతున్నారు. మొత్తంగా.. కేసీఆర్ తనయ.. తన రాజకీయ వ్యూహాలను చాలా సైలెంట్‌గా ముందుకు తీసుకువెళ్తున్నారు. అదేసమయంలో దూకుడుగా కూడా వ్యవహరిస్తున్నారు.

## ఐదు లక్షల మంది కోసం ప్లానింగ్

తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త అధ్యాయానికి కల్వకుంట్ల కవిత రంగం సిద్ధం చేశారు. అత్యంత పక్కా ఫ్రేమ్‌వర్క్ , వ్యూహాత్మక పబ్లిసిటీతో ఆమె తన కొత్త రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నారు. ఈ నెల 25న మేడ్చల్ వేదికగా జరగనున్న పార్టీ ఆవిర్భావ సభను మునుపెన్నడూ చూడని రీతిలో నిర్వహించేందుకు భారీ ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా ఎక్కడ చూసినా కవిత భారీ కటౌట్లు, హోర్డింగ్‌లు కనిపించేలా చేస్తున్నారు. నేటి తరం రాజకీయాల్లో పబ్లిసిటీ పవర్ ఎలాంటిదో తెలుసు కాబట్టి అలాగే ముందడుగు వేస్తున్నారు.తన కొత్త పార్టీ అస్తిత్వాన్ని చాటుకోవడానికి కవిత మేడ్చల్ ఆవిర్భావ సభను ఒక ప్రతిష్టాత్మక వేదికగా ఎంచుకున్నారు. గత వారం జరిగిన కేసీఆర్ జగిత్యాల సభ కంటే రెట్టింపు జనాభాను సమీకరించాలని ఆమె లక్ష్యంగా పెట్టుకున్నారు. సుమారు ఐదు లక్షల మందికి పైగా జనాన్ని సమీకరించేలా నియోజకవర్గాల వారీగా బాధ్యతలు పంపిణీ చేశారు. ఖర్చుకు వెనుకాడకుండా, అత్యంత భారీ స్థాయిలో నిర్వహిస్తున్న ఈ సభ ద్వారా తన రాజకీయ సత్తాను చాటి, రాష్ట్రంలో బలమైన ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగాలని ఆమె భావిస్తున్నారు.పార్టీ ప్రకటనకు సమయం దగ్గర పడుతున్నా, ఇప్పటివరకు పార్టీ పేరు కానీ, జెండా రూపకల్పన కానీ లీక్ కాకుండా అత్యంత రహస్యంగా ఉంచడం కవిత వ్యూహ చాతుర్యానికి నిదర్శనం. సభ వేదికపైనే పేరును ప్రకటించడం ద్వారా అటు మీడియాలో, ఇటు ప్రజల్లో పెద్ద ఎత్తున చర్చ జరిగేలా ప్లాన్ చేశారు. కేవలం భావోద్వేగాలతో కాకుండా, పక్కా కార్యాచరణ, విధివిధానాలతో ఈ పార్టీ రాబోతోందని భావిస్తున్నారు. బంధుత్వాల కంటే సిద్ధాంతాలకే పెద్దపీట వేస్తానని ఇప్పటికే సంకేతాలు ఇవ్వడం ద్వారా తన ప్రయాణం స్వతంత్రంగా ఉండబోతోందని ఆమె స్పష్టం చేశారు.రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత వ్యక్తిగత అనుబంధాల కంటే ప్రజా ప్రయోజనాలే ముఖ్యమని కవిత భావిస్తున్నారు. ఇప్పటికే పలు సందర్భాల్లో కేసీఆర్ అనుసరించిన కొన్ని విధానాలను ఆమె తప్పుపట్టడం ద్వారా తన గళం భిన్నంగా ఉంటుందని నిరూపించుకున్నారు. ఆవిర్భావ సభలో ఆమె చేసే ప్రసంగం కేవలం కాంగ్రెస్, బీజేపీలకే కాకుండా, బీఆర్ఎస్ శ్రేణులకు కూడా ఒక బలమైన సందేశాన్ని ఇచ్చేలా ఉంటుందని తెలుస్తోంది. తన తండ్రి నుంచి వారసత్వాన్ని కాకుండా, తనకంటూ ఒక సొంత ముద్ర వేసుకుని, తెలంగాణ రాజకీయాల్లో కీలకంగా ఎదగాలనుకుంటున్నారు. ఆమె ప్రయత్నాలు ఏ స్థాయిలో ఫలిస్తాయో చూడాల్సి ఉంది.

# అకృత్యాల నుంచి ఆడబిడ్డలకు విముక్తి కల్పిస్తాం

బీజేపీ ప్రభుత్వంలో ప్రతి మహిళ జీవితంలో సంతోషం వస్తుంది. పేద సోదరీమణులకు ఉచిత రేషన్ అందిస్తుంది. ఏ సిండికేట్ కూడా మీ హక్కులను లాక్కోలేదు" అని మోదీ పేర్కొన్నారు.

# పంజాబ్‌లో 'ఆపరేషన్ లోటస్' అమలు చేశారు

పోరాడతారా? రైతుల హత్య కేసులో నిందితుడిగా ఉన్న కేంద్ర మంత్రి కొడుకు ఉన్న పార్టీలోకి వెళతారా?" అని ఆయన ఘాటుగా ప్రశ్నించారు. ఇది అత్యంత నీచమైన ద్రోహం, మోసం అని ఆప్ అధికార ప్రతినిధి అనురాగ్ దండా వ్యాఖ్యానించారు. మరోవైపు, ఆప్ పంజాబ్ యూనిట్ ప్రధాన కార్యదర్శి బల్తేజ్ పన్ను మాట్లాడుతూ... కేంద్ర ఏజెన్సీలను ఉపయోగించి ఆప్‌ను బలహీనపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఈ ప్రణాళికను అమలు చేయడానికి రాఘవ్ చద్దాను అమిత్ షా ఒక 'సాధనంగా' వాడుకున్నారని ఆయన పేర్కొన్నారు.

# తెలంగాణలో ఐపీఎస్ అధికారుల బదిలీ

హైదరాబాద్ తెలంగాణలో మరోసారి పలువురు ఐపీఎస్‌లను బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణ రావు శుక్రవారం సాయంత్రం ఉత్తర్వులు జారీచేశారు. రెండు రోజుల కిందటే మహేష్ భగవత్, వీవీ శ్రీనివాసరావు, చారు సిన్హా, అనిల్ కుమార్, వీసీ సజ్జనార్, స్వాతి లక్రా సహా ఆరుగురు సీనియర్ ఐపీఎస్‌లకు ప్రభుత్వం పదోన్నతలు కల్పించిన విషయం తెలిసిందే. తాజాగా, ఏడుగురు ఐపీఎస్ అధికారులను బదిలీ చేసి, పలువురికి అదనపు బాధ్యతలను కూడా అప్పగించింది. ఇందులో సీనియార్టీ ప్రాతిపదికన కీలక పోస్ట్‌ల్లో నియమించింది. 1994 బ్యాచ్‌కు చెందిన శిఖా గోయల్‌ను హోం శాఖ ముఖ్య కార్యదర్శిగా నియమించారు. ప్రస్తుతం ఆమె విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం డీజీగా, సాధారణ పరిపాలన శాఖ ఎక్స్-ఆఫిషియో ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. అంతేకాదు, తదుపరి ఆదేశాలు వచ్చే వరకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్, ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతల్లో ఆమె కొనసాగుతారు. ఇక, 1997 బ్యాచ్ ఐపీఎస్ దేవేంద్ర సింగ్ చౌహాన్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం డీజీగా నియమించారు. ప్రస్తుతం చౌహాన్ అదనపు డీజీపీ (పర్సనల్)గా ఉన్నారు. అలాగే, డ్రగ్స్ కంట్రోల్ డీజీగా ఉన్న 2003 బ్యాచ్‌కు చెందిన షానవాజ్ ఖాసిమ్‌ను మల్టీ జోన్-××గా ఐజీగా, అలాగే పోలీస్ పర్సనల్ విభాగం ఐజీపీగా అదనపు బాధ్యతలు అప్పగించారు. 2004 బ్యాచ్ అధికారి యాంటీ కరప్షన్ బ్యూరో డైరెక్టర్ తరుణ్ జోషిని ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్‌గా బదిలీ చేశారు. ప్రస్తుత సీపీ సుధీర్ బాబు రిటైర్ అవుతున్న నేపథ్యంలో ఈ నియామకం జరిగింది. మల్కాజ్‌గిరి సీపీ అవినాష్ మొహంతి (2005 బ్యాచ్) డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ జనరల్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డైరెక్టర్‌గా నియమించారు. అలాగే ఏసీబీ డైరెక్టర్‌గా ఆయన అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇంటెలిజెన్స్ ఐజీ, 2006 బ్యాచ్‌కు చెందిన బి సుమతికి మల్కాజిగిరి పోలీస్ కమిషనర్‌గా, ఇంటెలిజెన్స్ ఐజీపీ 2006 బ్యాచ్ అధికారి కార్తికేయకు ఎస్ఐబీ (ఇంటెలిజెన్స్) ఐజీపీగా అదనపు బాధ్యతలు కట్టబెట్టింది.

# ఆప్‌లో తిరుగుబాటు

ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)కి అంకితం చేశాను, ఇప్పుడు ఆ పార్టీ అవినీతిపరుల చేతుల్లో ఉంది నేను తప్పుడు పార్టీలో ఉన్న సరైన వ్యక్తిని. నేను పార్టీకి దూరమై ప్రజలకు దగ్గరవుతున్నాను " అని ఆయన వ్యాఖ్యానించారు. తమ వెంట 8 మంది ఎంపీలు ఉన్నారని చద్దా తెలిపారు. ఇక, యువ ఎంపీ బీజేపీలో చేరిన తర్వాత కేంద్ర మంత్రి పదవి దక్కే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాలు పేర్కొన్నాయి.ఇటీవల డిప్యూటీ లీడర్ పదవి నుంచి తొలగించిన తర్వాత 'తాను మౌనంగా ఉన్నా కానీ ఓడిపోలేదు నేను ఏ తప్పు చేశానో చెప్పాలి' అని ఆప్ అధిష్ఠానాన్ని రాఘవ్ చద్దా నిలదీశారు. చద్దా, అరవింద్ కేజ్రీవాల్ మధ్య గత కొన్ని రోజులుగా దూరం పెరిగింది. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఆయనను సీబీఐ ప్రత్యేక కోర్టు నిర్దోషిగా ప్రకటించిన తర్వాత కూడా చద్దా స్పందించలేదు. కేజ్రీవాల్‌కు మద్దతుగా ఒక్క మాట కూడా మాట్లడలేదు. ఈ క్రమంలోనే రాజ్యసభ డిప్యూటీ లీడర్ పదవి నుంచి తొలగించి, అశోక్ మిట్టల్‌కు ఆ బాధ్యతలు అప్పగించారు.

## నైపుణ్యాభివృద్ధి, ఉపాధి పథకాలపైన

# శిక్షణ తరగతులు

**సిద్దిపేట** ప్రతి ఒక్క విద్యార్థి తమలోనీ నైపుణ్యాలను గ్రహించి విద్యా మరియు ఎంచుకున్న రంగం లో ఉపాధి అవకాశాలను సాధించి ఉన్నతంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ సంక్షేమ శాఖల విద్యార్థులకు జిల్లా నైపుణ్యాభివృద్ధి, ఉపాధి పథకాలపైన జిల్లా కలెక్టర్ అధ్యక్షతన శిక్షణ తరగతులను నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక- 99 రోజుల కార్యాచరణ ప్రక్రియలో భాగంగా సంక్షేమ వారోత్సవాలలో యువత కోసం నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి, వారిలో ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు ప్రభుత్వం అనేక పథకాలు తీసుకువచ్చిందని తెలిపారు.జిల్లాలో బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనార్టీ సంక్షేమ గురుకులాల్లో విద్యను అభ్యసిస్తున్న మీారందరూ ఈ నైపుణ్య అవగాహన సదస్సులో 10వ తరగతి తర్వాత ఏది చదవాలి తొందరగా ఉపాధి కల్పించడానికి ఎలాంటి నైపుణ్యాలను అలవర్చుకోవాలని పూర్తి సమాచారాలను ఇక్కడ మీకు అందించడం జరుగుతుందనీ ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో సిద్దిపేట, కుకునూరు పల్లి, దుబ్బాక లో ఐటిఐ లలో యువతకు ఉపాధి అందించేందుకు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ప్రారంభించి కొత్త కోర్సులను తీసుకువచ్చింది కొత్తగా హుస్నాబాద్ లో సైతం ఐ టి ఐ సెంటర్ మంజూరు అయిందని వచ్చే అకడమిక్ ఇయర్ వరకు అందుబాటులోకి వస్తుందని తెలిపారు.అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో చేరడం ద్వారా తక్కువ సమయంలో మంచి ఉపాధి పొందవచ్చని ఇందులో ఇంజనీరింగ్ వాళ్లకు లేనన్ని ఉపాధి అవకాశాలు ఈ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలోను విద్యార్థులకు లభిస్తాయని సూచించారు. 10 వ తరగతి తర్వాత ఇంటర్ డిగ్రీ లాంటి కోర్సులు కాకుండా నైపుణ్య రంగంలో త్వరగా ఉపాధి కల్పించుకోవడం కోసం అనేక కోర్సులు ఉన్నాయని, ఉద్యోగ అవకాశాలు తోపాటు పై చదువులు చదువుకునేందుకు సైతం ఈ కార్యక్రమంలో క్లుప్తంగా తెలుసుకోవాలని సూచించారు.

# బుగ్గారం మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభోత్సవం



జగిత్యాల/ బుగ్గారం :24 ఏప్రిల్ (తెలంగాణ వాణి విలేఖరి) జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం కేంద్రంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాను సారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ధర్మపురి ఆధ్వర్యంలో బుగ్గారము, సిరికొండ, మద్దునూర్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంగనభట్ల దినేష్ మరియు మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేముల సుభాష్, మరియు సర్పంచ్ లు నక్క రాజవ్వ- రాజయ్య ,పంచిత ధర్మారాజు, గాలిపెల్లి భారతి- మహేష్ చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్రీ సంగనభట్ల దినేష్ మాట్లాడుతూ రైతులు 17 శాతం తేమ, నాణ్యత ప్రమాణాల తో ధాన్యంను కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి మద్దతు ధర (ఏ )గ్రేడ్ 2389/- క్వింటాలు కి, సాధారణ రకం 2369/- క్వింటాలు కి పొందాలని పేర్కొన్నారు.పొందాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు సంగ నర్సింలు, డైరెక్టర్లు తాండ్ర అశోక్ రావు, గంధం రాజయ్య మండల పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ ఉపాధ్యకులు నగునూరి నర్సగౌడ్, ఉప సర్పంచ్ జంగ లావణ్య - శ్రీనివాస్,గజ్జెల విజయ్, నక్క సునీల్ మరియు ఎమ్మార్వో భూమేశ్వర్, ఏవో అక్షిత,, మూడు గ్రామాల రైతులు, నాయకులు, పిఏసిఎస్ అయ్యోరీ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం




చిగురుమామిడి ఏప్రిల్ 24 (తెలంగాణ వాణి విలేఖరి ):ఎలాగైనా గద్దెనెక్కాలనే అక్కస్ తో కాళేశ్వరంపై రేవంత్ రెడ్డి దుష్ప్రచారం చేశారని,హైకోర్టు ఇచ్చిన తీర్పు రేవంత్ రెడ్డి సర్కార్ కు చెంపపెట్టు అని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మామిడి అంజయ్య ధ్వజమెత్తారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకల కేసులో తెలంగాణ హైకోర్టు వెలువరించిన తీర్పుతో తెలంగాణ ప్రజలు,రైతులు గెలిచారని,ఇప్పటికైనా మేడిగడ్డ పిల్లర్లలకు మరమత్తులు పూర్తి చేయాలన్నారు.బిఆర్ఎస్ పార్టీ ఎన్నో ఆశయాలతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మిస్తే,బిఆర్ఎస్ పార్టీపై బురద జల్లి రాజకీయ లబ్ధి పొందాలనే దురుద్దేశంతోనే రెండేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం రకరకాల లీకలు ఇస్తూ అక్రమ కేసులు బనాయించిందని అంజయ్య మండిపడ్డారు.మేడిగడ్డ కుంగడం వెనుక పెను కుట్ర దాగి ఉందని అది కచ్చితంగా కాంగ్రెస్ పని అయి ఉంటుందని ఆరోపించారు. రాహుల్ గాంధీని బ్యారేజ్ వద్దకు తీసుకువచ్చి ఫోటోలు దిగి అబద్ధాలతో ప్రజలను తప్పుదోవ పట్టించారని పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి సర్కార్ ఎన్ని పచ్చి అబద్ధాలు ప్రచారం చేసిన చివరకు న్యాయమే గెలిచిందని అంజయ్య తెలిపారు.ఎన్నికలకు ముందు ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.డ్రైవర్ శంకర్ ఘటనకు కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని,వారి న్యాయమైన డిమాండ్లను ఏవేర్చకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని నిప్పులు చెరిగారు.ఆర్టీసీ ఉద్యోగుల ప్రాణాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతుందన్నారు.అనంతరం చిగురుమామిడి బస్టాండ్ వద్ద ఆర్టీసీ ఉద్యోగులతో కలిసి ఆత్మహత్యాయత్నం చేసి మృతి చెందిన ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ ఘటన అత్యంత దురదృష్టకరమని, డ్రైవర్ మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో ఓగులాపూర్ మాజీసర్పంచ్ బోయిని శ్రీనివాస్,మహమ్మద్ సర్వర్ పాషా,ఆర్టీసీ ఉద్యోగులు పన్యాల రాజిరెడ్డి,బుర్ర సమ్మయ్య,చెంచాల అంజయ్య,నాయకులు బండారుపల్లి తిరుపతి గౌడ్, పెసరి మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న గుట్ట దగ్గర పేకాట ఆడుతున్న పేకాట రాయులు అరెస్టు

రాజపేట (తెలంగాణ వాణి విలేఖరి) యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండల కేంద్రంలోని మల్లన్న గుట్ట దగ్గర పేకాట ఆడుతున్న 11 మంది వ్యక్తులు అరెస్టు, మరో ముగ్గురు పరారీలో ఉన్నారు. ఈరోజుఉదయం 11:30 గంటల సమయం లో రాజపేట గ్రామ శివారు లో గల మల్లన్న గుట్ట పైన గల ఆంజనేయ స్వామి గుడి దగ్గర లో గల ఖాళీ స్థలం లో పేకాట అడుతున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు రాజపేట పిఎస్ ఎస్సై వై. లింగా రెడ్డి వారి సిబ్బంది యాదయ్య ,మారుతి,ప్రదీప్,మహేష్,నరేందర్,ఘాన్సీరామ్ లు పేకాట స్థావరం పై దాడి చేసి పదకొండు మంది నిందితులను పట్టుకున్నారు. (11) నిందితులను 1రి చాకలి వెంకటేష్ 2రి బట్టికారి యాదా గౌడ్ 3రిమేకల మోహన్ 4రిశ్రీరామ్ సంతోష్ 5రి పిట్లా ప్రవీణ్ 6రిఎండి. రహీమ్ 7రి నవ్వులపల్లి రాజు 8రి కీచనగరి ఎల్లయ్య 9రి దండు చంద్రశేఖర్ మరియు 10రి జూపల్లి సాయిరాం 11రి గౌటె బాస్కర్ తండ్రి నర్సింహులు అదుపులోకి తీసుకున్నారు,మరో ముగ్గురు నిందితులు పరారీ లో ఉన్నారు. వారి వద్ద నుండి 62,800/-రూపాయల నగదు,(2) సెట్ ల పేక ముక్కలు మరియు (09) సెల్ ఫోన్లు లు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి అట్టి వ్యక్తుల ను విచారణ నిమిత్తం పిఎస్ కు తరలించారు. సందర్భంగా రాజపేట ఎస్సై లింగారెడ్డి మాట్లాడుతూ- ఎవరైనా పేకాట, అసాంఘిక, చట్ట వ్యతిరేక చర్యలకి పాల్పడినట్లుఅయితే, చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## తిరుపతయ్య మృతికి నివాళులర్పించిన " చిరుమర్తి"



నకిరేకల్ : ఏప్రిల్ 24 ( తెలంగాణ వాణి) నకిరేకల్ పరిధిలోని బొప్పారం గ్రామానికి చెందిన గుండగాని తిరుపతయ్య అనారోగ్యంతో మృతి చెందగా నకిరేకల్ మాజీ శాసనసభ సభ్యుడు చిరుమర్తి లింగయ్య సందర్శించారు. తిరుపతయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు.

# ఆర్టీసీ కార్మికుల ప్రాణాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాట మాడొద్దు.

## ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజ్ కుమార్



హుస్నాబాద్ (తెలంగాణ వాణి ఆర్ సి) ఆర్టీసీ కార్మికుల సమ్మె కు 3వ, రోజున సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఆర్టీసీ డిపో ఎదుట ఆర్టీసీ కార్మికుల మూడవ రోజులో భాగంగా సమ్మెకు సీపీఐ, ఏ ఏ వై ఎఫ్ మద్దత్తు తెలిపారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజకుమార్ వరంగల్ జిల్లా నర్సంపేట లోభావొద్వేగం తో బలి తీసుకున్న శంకర్ గౌడ్ కు బాధప్త హృదయం తో పూల నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ ఇటువంటి ఘోరా ఘటనల కు మరే కార్మికులు పాల్పడొద్దని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వం దిగివచ్చేవరకు మన కార్మికుల డిమాండ్స్ హక్కుల సాధన కై ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు గా జనగాం రాజ్ కుమార్ ఆర్టీసీకార్మికుల సమ్మె కార్యక్రమంలో పాల్గొని పోరాటం మరింత ఉదృతంగా సాగిద్దామంటూ కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు ఈ కార్యక్రమం లో సీపీఐ నాయకురాలు గూడ పద్మ, ఆర్టీసీ కార్మికులు వివిధ కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ ఆత్మ బలి దానాలు చేసుకోవడం కోసం కాదు

## గుండు ముత్తయ్య గౌడ్




భువనగిరి (తెలంగాణ వాణి విలేకరి) సమ్మె చేస్తున్న ఆర్టీసీ కార్మికులు తీవ్రమైన ఆందోళనతో , ఉద్వేగానికి లోనై ఆత్మహత్య ప్రయత్నాలకు వెళ్ళడం అత్యంత బాధాకరమని భువనగిరి మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు గుండు ముత్తయ్య గౌడ్ అన్నారు. తెలంగాణ అమరులు తమ పోరాటాలతో సాధించిన తెలంగాణ , తిరిగి సమస్యలతో ఆత్మ బలి దానాల కోసం కాదు. కార్మిక సోదరులారా , తెలంగాణ బిడ్డలైన మీలో ఎవరు ఇటువంటి దుఃఖానికి గురైనా తెలంగాణ యావత్ ప్రజానీకం మొత్తం కలతతో బాధపడుతుంది. దయచేసి ఎవ్వరూ ఇటువంటి చర్యలకు పాల్పడవద్దని చేతులెత్తి వేడుకుంటున్నాను. ఆత్మాహుతిప్రయత్నం చేసుకొన్న నర్సంపేట సోదరుడు శంకర్ గౌడ్ చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతునికి గౌడ కులస్తుల తరఫున జోహార్లు తెలుపుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తున్నాము. ఆర్టీసీ కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చే వరకు వారు చేస్తున్న సమ్మెకు మద్దతుగా నిలిచి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ప్రభుత్వం తక్షణమే ఈ సమస్యను పరిష్కరించి, పరిస్థితిని చక్కదిద్దాల్సిన బాధ్యత వహించాలని భువనగిరి బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు గుండు ముత్తయ్య గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# దుశర్లపై దాడిన ఖండించిన ప్రకృతి ప్రేమికులు



కొత్తగూడెం (తెలంగాణ వాణి) పర్యావరణవేత్త, జల సాధన సమితి జాతీయ అధ్యక్షులు, కృత్రిమ అడవి సృష్టికర్త, ప్రకృతి ప్రేమికుడు దుశర్ల సత్యనారాయణ పై దుండగులు దాడి చేయడాన్ని కొత్తగూడెం ప్రకృతి ఆశ్రమం సభ్యులు, ప్రకృతి ప్రేమికులు తీవ్రంగా ఖండించారు. నల్గొండ జిల్లాలో తన సొంత 70 ఎకరాల వ్యవసాయ భూమిని గత 40 ఏళ్లుగా కృత్రిమ అడవిగా తీర్చిదిద్ది, ప్రకృతికి ఎనలేని సేవ చేస్తున్న సత్యనారాయణ పై, గురువారం కొందరు దుండగులు అడవిలోకి చొరబడి చెట్లు నరకడం, మేకలను మేపడం చేస్తుండడంతో ఆయన మందలించాడనే కారణంతో తీవ్రంగా దాడి చేశారని తెలిపారు. ఈ దాడిని ప్రకృతి ప్రేమికులు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం సాయంత్రం మొక్కల వెంకటయ్య ఇంటి వద్ద సమావేశమై, నిరసనను తెలియజేశారు. వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కాగా తీవ్రంగా గాయపడిన సత్యనారాయణను నిమ్స్ లో చేర్పించి ప్రభుత్వం తరఫున వైద్యం అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వారు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో ప్రకృతి ప్రేమికుల పైన ఇలాంటివి జరగకుండా, అటవీ ప్రకృతి పర్యావరణ చట్టాల ప్రకారం చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ దాడిని ఖండించిన వారిలో ప్రకృతి ఆశ్రమం గౌరవాధ్యక్షులు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంఘం వెంకట పుల్లయ్య, పర్యావరణ వేత్త మొ క్కల వెంకటయ్య, ప్రకృతి ఆశ్రమం కోఆర్డినేటర్ జి సుగుణారావు, మన్ కి బాత్ మొక్కల రాజశేఖర్, రామవరం పరిరక్షణ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ముస్తఫా, చిన్నారి ప్రకృతి ప్రేమికురాలు నైనిక రజ్వా, శంకర్, సాగర్, లక్ష్మి, దశరథ్ రజ్వ, శోభారాణి, ఝాన్సీ, రమేష్, భద్ర, అలెక్స్ లు పాల్గొన్నారు.

# హిందూ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ని కలిసిన సమ్మేళన కమిటీ




కొత్తగూడెం (తెలంగాణ వాణి) రేపు కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో నిర్వహించనున్న హిందూ సమ్మేళనం కార్యక్రమానికి సంబంధించి సమ్మేళనం కమిటీ సభ్యులు జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు కిరణ్‌కుమార్ ముధాల్కర్ని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానం అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు సమ్మేళనం యొక్క ఉద్దేశాలు, కార్యక్రమ వివరాలు నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను వివరించారు. సమాజంలో ఐక్యత, ధర్మ పరిరక్షణ, సాంస్కృతిక విలువల బలోపేతం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కిరణ్‌కుమార్ ముధాల్కర్ జనరల్ సెక్రటరీ గడిపెల్లి మహేశ్వరరావు కార్యక్రమానికి శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే న్యాయవాదులు పెద్ద ఎత్తున పాల్గొనాలని సూచించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ, అన్నివర్గాల న్యాయవాదులు హిందూ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు పి. వీరవర్ధనరావు, కార్యదర్శి లట్టి జగన్ మోహన్, సభ్యులు గుర్రం వెంకట్ రెడ్డి, పిల్లి రాజేశ్వరరావు, యెలదండి పూర్ణచందర్ రావు గౌరవ సలహాదారులు పలివెల సాంబశివరావు పాల్గొన్నారు. అలాగే న్యాయవాదులు అనుబ్రోలు రాంప్రసాదరావు, శరత్, పప్పుల ప్రసాద్, నవీన్, దేవి ప్రసాద్, పి. నాగేశ్వరరావు, మదన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# త్రై- బజార్ పై అబద్ధపు ప్రచారాలు మానుకోవాలి



భువనగిరి (తెలంగాణ వాణి విలేకరి) గత కొన్ని ఏళ్లుగా భువనగిరి త్రై- బజార్ టెండర్ లో సిండికేటై , మున్సిపల్ ఆదాయానికి పెద్ద మొత్తంలో నష్టం చేసిన వారికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుమిడెల్లి రమేష్ అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. భువనగిరి మున్సిపల్ త్రై- బజార్ వేలం ప్రక్రియను మున్సిపల్ అధికారులు ప్రతి సంవత్సరం నోటిఫికేషన్ జారీ చేసి, టెండర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తారని కానీ కొన్ని సంవత్సరాలుగా కొందరు స్వార్థ రాజకీయ నాయకుల అండదండలతో టెండర్ ప్రక్రియ లో "సిండికేట్లు" గా మారి మున్సిపల్ ఆదాయానికి భారీ మొత్తంలో నష్టం కలిగించారని ఆయన అన్నారు. గత(2025బి 26) సంవత్సరంలో కేవలం 8 లక్షల 70 వేలకు టెండర్ దక్కించుకున్నారు. గత సంవత్సరం టెండర్ పొందిన వారు ఈసారి కూడా టెండర్ లో పాల్గొనడం జరిగింది. కానీ ఈసారి రూపాయల 12 లక్షలకు టెండర్ వేసి భువనగిరి మున్సిపాలిటీ కి ఆర్థికంగా అండగా నిలిచిన నూతన యాజమాన్యం పై అసత్య ఆరోపణలు చేయడం, త్రై- బజార్ లో పని చేసే సిబ్బందిని బెదిరించడం సిబ్బందిని పనికి రాకుండా చేస్తున్నారని ఆయన అన్నారు. త్రై- బజార్ లో అవినీతి అక్రమాలపై బహిరంగ చర్చకు సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. అసత్య ప్రచారాలు మానుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు.

# కేయూ పరిధిలో రేపటి పరీక్షలు వాయిదా

హన్మకొండ (కాకతీయ యూనివర్సిటీ) తెలంగాణ వాణి : ఆర్టీసీ బస్సుల బంద్ నేపథ్యంలో కాకతీయ విశ్వవిద్యాలయ పరిధిలో రేపు నిర్వహించాల్సిన అన్ని పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు, వాటి కొత్త తేదీలను త్వరలో ప్రకటిస్తామని, మిగతా పరీక్షలు యథావిధిగా కొనసాగుతాయని విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య రాజేందర్ కట్ల ఒక ప్రకటనలో తెలిపారు.

# హైకోర్టు తీర్పు రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టు

## జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక,న్యాయ విరుద్ధం

## మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు



తెలంగాణ వాణి, ఉమ్మడి వరంగల్ బ్యూరో, (ఏప్రిల్ 24 ) రైతాంగ సంక్షేమం,వ్యవసాయ ప్రగతి పట్ల కేసీఆర్ కున్న చిత్తశుద్ధికి తీర్పు నిదర్శనమని తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి కుట్రలకు న్యాయస్థానం చెక్ పెట్టిందని, తీర్పును యావత్ తెలంగాణ సమాజం స్వాగతిస్తున్నదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం లో అవకతవకలు జరిగినాయనేది పాలన చేతగాక,ప్రజల దృష్టి మళ్లించేందుకు, రాజకీయ ప్రేరేపిత అభియోగాలని రుజువైందన్నారు.జస్టిస్ పి సి ఘోష్ కమిషన్, కేసీఆర్ కాళేశ్వరం విచారణ పేరుతో వ్యవహరించిన తీరు, ప్రాథమిక న్యాయ సూత్రాలకు,రాజ్యాంగపర హక్కులకు విరుద్ధమని గౌరవ న్యాయస్థానం స్పష్టం చేసిందన్నారు.కమిషన్ ఆధారంగా ఎటువంటి చర్యలు తీసుకోవడం కుదరదని బల్లగుద్ది స్పష్టం చేసిందన్నారు.హై కోర్టు ధర్మాసనం తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వ చెంపలు పగలగొట్టే తీర్పు అని,కేసీఆర్ ప్రభుత్వాన్ని రాజకీయ ప్రేరేపిత ఆరోపణల నేపథ్యంలో, ప్రభుత్వంపై మచ్చ వేయాలనే ఉద్దేశంతో కమిషన్‌ను ఉపయోగించిన విధానం ప్రాథమిక న్యాయ సూత్రాలకు విరుద్ధమని న్యాయస్థానం స్పష్టం చేసిందన్నారు.కమిషన్ విచారణ ప్రక్రియ ఏకపక్షంగా సాగిందని,సంబంధిత వ్యక్తులకు ముందస్తు నోటీసులు ఇవ్వకపోవడం, వారి వాదనలు వినకపోవడం వంటి లోపాల వల్ల ఆ నివేదిక ఆధారంగా ఎటువంటి చర్యలు తీసుకోవడం కుదరదని కోర్టు తేల్చిచెప్పింది.కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ రైతాంగానికి సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించి రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన ప్రతిష్టాత్మక నిర్మాణమని,ఈ ప్రాజెక్టును బద్నాం చేయాలనే ప్రయత్నాల మధ్య వచ్చిన ఈ తీర్పు కేసీఆర్ ,హరీశ్ రావుల పై చేసిన ఆరోపణలు తప్పని అన్నారు.ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని రాష్ట్ర ప్రభుత్వము తక్షణమే కాళేశ్వరం ప్రాజెక్టును పునరుద్ధరణ పనులు చేపట్టాలన్నారు.తెలంగాణ వ్యవసాయానికి సాగునీటిని అందించాలి రైతాంగం సంక్షేమం కోసం చిత్తశుద్ధితో కృషి చేయాలని,లేకుంటే రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలు గట్టిగా బుద్ధి చెబుతారన్నారు.ఎవరు ఎన్ని రకాలుగా విమర్శలు చేసినా, అబద్దాలు చెప్పిన చివరికి ఎన్నటికైనా ధర్మం గెలుస్తుందన్నారు.

# జాతీయస్థాయి ఆటలకు విద్యార్థుల ఎంపిక




వనపర్తి (తెలంగాణ వాణి ప్రతినిధి) వనపర్తి డిఫెన్స్ అకాడమీ నుండి జాతీయస్థాయి ఆటలకు విద్యార్థుల ఎంపికయ్యారు. డిఫెన్స్ అకాడమీ యాజమాన్యం మాట్లాడుతూ వనపర్తి డిఫెన్స్ అకాడమీ నుంచి ఆరుగురు వివిధ క్రీడలలో రాణించి జాతీయస్థాయి ఆటలకు పంజాబ్, అమృత్సర్ వెళ్తున్నందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. వారిలో ఏ. బన్నీ (వాలీబాల్), దేవిశ్రీ ప్రసాద్ (బాస్కెట్ బాల్), శివరాములు (షార్ట్ పుట్), బండ శ్రీహరి, బర్ల బర్ల గోపాల్ (కబడ్డీ), కేదార్నాథ్ జాతీయస్థాయి ఆటలకు బయలుదేరిన విద్యార్థులను సన్మానించి అభినందనలు తెలియజేయడం జరిగింది.

# ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి పట్ల నాగుర్ల వెంకటేశ్వర్లు తీవ్ర దిగ్భ్రాంతి



తెలంగాణ వాణి, ఉమ్మడి వరంగల్ బ్యూరో, (ఏప్రిల్ 24 ) : ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి పట్ల తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శంకర్ గౌడ్ ది ఆత్మహత్య కాదు, ముమ్మాటికి అది ప్రభుత్వ హత్యే నని,ప్రభుత్వ మొండి వైఖరి వల్లే కార్మికులు బలి అవుతున్నారన్నారు. శంకర్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ఈ కష్ట సమయంలో దేవుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలన్నారు. ఆర్టీసీ కార్మికులు ఎవరూ ఆందోళన చెందవద్దని, క్షణికావేశంలో బలవన్మరణాల వంటి నిర్ణయాలు తీసుకోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి,ఆర్టీసీ కార్మికులను చర్చలకు పిలిచి,వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలీ డిమాండ్ చేశారు. కార్మికులు చేస్తున్న పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని,"కార్మికుల ప్రాణాలతో ప్రభుత్వం చెలగాటం ఆడటం ఆపాలన్నారు. ఇప్పటికైనా చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించి, మరిన్ని ప్రాణాలు పోకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ఆర్టీసీ కార్మికుడు కుటుంబానికి రూ. 1 కోటి,కుటుంబం లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# సంక్షోభంలో చేనేత రంగం

**రాజకీయ చైతన్యంతోనే పరిష్కారం సాధ్యం : ఎమ్మెల్సీ ఎల్ రమణ**





చౌటుప్పల్ (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి) వ్యవసాయం తర్వాత ఎక్కువ మంది ఆధారపడే పరిశ్రమ చేనేత పరిశ్రమని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని ఎమ్మెల్సీ ఎల్ రమణ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో శుక్రవారం ఉమ్మడి నల్గొండ జిల్లా హక్కుల సాధన సభ రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ రమణ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పెట్టిన థ్రిఫ్ట్ పథకాన్ని నూలుపై 25శాతం సబ్సిడీని ఈ ప్రభుత్వం కొనసాగించాలని చేనేత సహకార సంఘాల ఎన్నికల ను వెంటనే నిర్వహించి చేనేత పరిశ్రమను పునరుద్ధరించాలని కోరారు. చేనేత నాయకులు రాజకీయంగా ఎదగాలని రాజ్యాధికారం దిశగా పయనించాలని కోరారు. జనాభా ఉంది కాని ప్రాతినిధ్యం లేదనీ, అందుకే బడ్జెట్ లేదు అనే వాక్యం సభలో ప్రధానంగా ప్రతిధ్వనించింది. పద్మశాలి సమాజం రాజకీయంగా వెనకబడటం వల్లే చేనేత కార్మికుల సమస్యలు ప్రభుత్వ దృష్టికి సరైన రీతిలో చేరడం లేదన్నారు. చేనేత రంగం ప్రస్తుతం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ముడి సరుకుల ధరలు పెరగడం, సరైన మార్కెటింగ్ సౌకర్యాలు లేకపోవడం, మధ్యవర్తుల ఆధిపత్యం పెరగడం వంటి అంశాలు కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని అన్నారు. ఇకపై మౌనం కాదు రాజకీయంగా చైతన్యంతో ముందుకు రావాల్సిన సమయం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఇరావత్రి అనిల్ కుమార్, మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు,మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు,రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు ఉమ్మడి నల్లగొండ జిల్లా చేనేత నాయకులు, చౌటుప్పల పద్మశాలి నాయకులు పాల్గొన్నారు.

# సమ్మె రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు

**ఆర్టిసి కార్మికుల న్యాయమైన సమ్మెకు మాజీ మంత్రి సంఘీభావం**



వనపర్తి (తెలంగాణ వాణి ప్రతినిధి) ఆర్టిసి కార్మికులు చేస్తున్న మూడవ రోజు సమ్మెకు మాజీ మంత్రి తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా రవాణా వ్యవస్థ రూపకల్పన చేసింది నిజాం నవాబు అని అనాటి నుండి ఆర్టిసి కి వేల కోట్ల ఆస్తులు కలిగి ఆర్టిసి సంస్థ ఎదిగిందని అన్నారు. అటువంటి ఆర్టిసి సంస్థ కె.సి.ఆర్ హయాములో ఆర్టిసి కార్మికుల సంక్షేమం కోసం ఆస్తుల పరిరక్షణ కోసం ప్రభుత్వం కృషి చేసిందని తెలిపారు. ఆర్టిసి సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయడానికి చట్టాన్ని రూపొందించి గవర్నర్ అనుమతి కోసం పంపడం జరిగింది అని నాటి గవర్నర్ కాలయాపన వల్ల సాధ్యం కాలేదని వివరించారు. వేతన సవరణ 44శాతం అందించింది కూడా కె.సి.ఆర్ ని కొనియాడారు. ప్రజాస్వామ్యంలో సమస్యల పరిష్కారం కోసం పోరాడడం మన ప్రాథమిక హక్కు అటువంటి ప్రాథమిక హక్కును కూడా నేటి ప్రభుత్వం ఉక్కుపాదంతో అణగ తొక్కడాన్ని తీవ్రంగా ఖండించారు. ఆర్టిసి కార్మికులు గతములో సమ్మె చేస్తే మేము అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వంలో సంస్థను విలీనం చేస్తామన్న రేవంత్ రెడ్డి మాట నిలుపుకొని వెంటనే ఆర్టిసి కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆర్టిసి కార్మికుల ఆందోళనకు సంపూర్ణంగా అండగా ఉంటూ పోరాటం చేస్తామని నిరంజన్ రెడ్డి హెచ్చరించారు. నిరంజన్ రెడ్డి, జె.ఏ.సి కన్వీనర్ విశ్వనాథం, బొబ్బిలి. ప్రేమ్ కుమార్, పెద్దముక్కుల. రవి, చలపతిరెడ్డి, బి.ఎస్.నారాయణ, గోకం . భాస్కర్, నాయకులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, శ్రీకర్ గౌడ్, ప్రేమ్ నాథ్ రెడ్డి, సూర్యవంశం.గిరి, జోహెబ్ హుస్సేన్ హేమంత్ ముదిరాజ్, చిట్యాల రాము, మంద రాము, అస్లాం తదితరులు ఉన్నారు.

# ఆర్టీసీ కార్మికుల సమస్యలను బేషరతుగా పరిష్కరించాలి

**మాజీ మంత్రి, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి వనమా డిమాండ్**



కొత్తగూడెం (తెలంగాణ వాణి) ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మెకు మద్దతుగా తెలంగాణలో 60 లక్షల మంది గులాబీ శ్రేణులు ఆందోళనకు సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి, కొత్తగూడెం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వనమా వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం కొత్తగూడెం ఆర్టీసీ డిపో వద్ద కార్మిక వర్గం చేస్తున్న ఆందోళన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఆత్మహత్య చేసుకున్న శంకర్ గౌడ్ ది ప్రభుత్వ హత్యగానే భావించాల్సి ఉంటుందని వనమా పేర్కొన్నారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలపై పరిష్కారం కొరకు వనమా ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికులతో కలిసి స్థానిక కొత్తగూడెం ఆర్టీసీ డిపో గేటు ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, వనమా రాఘవ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలతో కలిసి భారీ ఎత్తున ధర్నా నిర్వహించి నిరసన తెలియజేశారు. కార్మికుల న్యాయమైన కోరికలను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని లేనియెడల బిఆర్ఎస్ పార్టీ తరఫున కొత్తగూడెం నియోజకవర్గంలో ఆందోళన ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, మాజీ రైతు సమన్వయ అధ్యక్షులు కిలారు నాగేశ్వరరావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్, బిఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవి పల్లి, చుంచు పల్లి, సుజాతనగర్, పాల్వంచ మండల అధ్యక్షులు కొట్టు వెంకటేశ్వరరావు, లావుడ్య సత్యనారాయణ, ముత్యాల రాజేష్, మల్లెల శ్రీరామ్ మూర్తి, బిఆర్ఎస్వి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు సంకు బాపన అనుదీప్, మాజీ ఎంపీపీ బదావత్ శాంతి, బిఆర్ఎస్ నాయకులు, మాజీ ఉర్దూగర్ చైర్మన్ అన్వర్ పాషా, బిఆర్ఎస్ పాల్వంచ పట్టణ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, కార్పొరేటర్లు భూక్య రాంబాబు, సింధు తపస్వి, గుణచరణ్, మాజీ కౌన్సిలర్స్ రుక్మాంధర్ బండారి, వేముల ప్రసాద్, అంబుల వేణు, పల్లపు రాజు బిఆర్ఎస్ నాయకులు కనగల బాలకృష్ణ,మల్లెల రవిచంద్ర, ముత్యాల ప్రవీణ్, మిరియాల అలివేలు, ఆనంద్, శంకర్, పాల్వంచ పట్టణ మహిళా అధ్యక్షురాలు బట్టు మంజుల, హమీద్, నరేందర్, మోతి, పెయింటర్ రాజేష్, తమ్మిశెట్టి అశోక్, రమాకాంత్, నవతన్ సురేందర్, ఎండి గౌస్, ఖాజా, మునీర్, మనోజ్ కుమార్, షరీఫ్, పెద్ద మల్ల నరేందర్, చింతలపూడి జగన్, శ్యాంసుందర్ రెడ్డి, శ్రీకాంత్, ఇర్ఫాన్, బత్తుల శ్రీనివాస్, ఎస్డి హైమద్, బొందుగుల శ్రీధర్, కాపు జనిత్, పాష, ఖాజా, పిల్లి కుమార్, మేకల నాగబాబు, ఎస్ కె జానీ, కాళీ, దూడల బుచ్చయ్య, తాండ్ర శీను, మాదాసు పద్మ, డి కొండ సునీత, మట్ట అనూష, లచ్చిరాం, యాదయ్య, ఖదీర్, ఈ మంది గణేష్, గడ్డం చిన్న వెంకటేశ్వర్లు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళా నాయకురాలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నైపుణ్యాభివృద్ధితోనే యువతకు ఉజ్వల భవిష్యత్తు

**నిరంతర సాధనతోనే విజయం సాధ్యం**

**సంకుచిత భావనలు విడిచి,**

**అవకాశాలను సద్వినియోగం**

**చేసుకోవాలి.**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



ములుగు (తెలంగాణ వాణి) యువత నైపుణ్యంలో అభివృద్ధి సాధిస్తేనే ఉజ్వల భవిష్యత్తు నిర్మించుకోగలరని,నిరంతర సాధనతోనే విజయం సిద్ధిస్తుందని, సంకుచిత భావనలను విస్మరించి వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ జీవితంలో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ యువతకు దిశానిర్దేశం చేశారు. శుక్రవారం 99 రోజుల ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవంలో జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణపై అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.నిర్వహించారు.

టాస్క్ సెంటర్, ఐటీడీఏ, డీఆర్డీఏ, ఎస్సీ కార్పొరేషన్, ఉద్యానవన శాఖల ద్వారా యువతకు అందుబాటులో ఉన్న శిక్షణ తరగతులు,ఉపాధి అవకాశాలపై సంబంధిత అధికారులు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ యువత నైపుణ్యాభివృద్ధితో ఉజ్వలమైన భవిష్యత్తుకు పునాదులు వేసుకోవచ్చని, సంకల్పంతో నిరంతరం సాధన చేస్తే విజయం తప్పనిసరిగా వరిస్తుందని, వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ జీవితంలో ముందుకు సాగాలని సూచించారు. ప్రత్యేకంగా ములుగు జిల్లాలోని యువతకు వివిధ రంగాల్లో నైపుణ్య శిక్షణ అందించేందుకు టాస్క్ సెంటర్‌ను ప్రారంభించామని, దీని ద్వారా యువత ఎంచుకున్న రంగాల్లో నైపుణ్యం సాధించేలా ఉచిత శిక్షణ అందించి ఉపాధి కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. టాస్క్ సెంటర్ ఏర్పాటు చేసినప్పటి నుంచి 10 బ్యాచ్‌లకు శిక్షణ పూర్తి చేశామని, ఇందులో 250 మందికి పైగా యువతకు ఉద్యోగ అవకాశాలు లభించాయని పేర్కొన్నారు యువత సమయాన్ని వృథా చేయకుండా ఏదైనా రంగంలో పనిచేయాలనే ఆసక్తి కలిగి ఉండాలని, ప్రభుత్వం అందించే ఉచిత శిక్షణ, ఉపాధి కల్పన పథకాలను సద్వినియోగం చేసుకుని జీవితంలో స్థిరపడాలని తెలిపారు. ప్రతిభకు కష్టాలు, పేదరికం అవరోధం కాదని, ప్రతి సమస్యకూ పరిష్కారం ఉంటుందని, కష్టాలను, బాధలను అధిగమిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని యువతకు సూచించారు. అనంతరం ఐటీడీఏ ఆధ్వర్యంలో జ్యూట్ బ్యాగుల తయారీ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సర్టిఫికెట్లు అందజేశారు.

# పైసల ప్రపంచంలో కొన్ని ప్రైవేట్ పాఠశాలలు

- మామూళ్ళ మత్తులో విద్యాధికారులు
- ప్రైవేట్ ఉపాధ్యాయులకు అందని సరైన జీతాలు
- వెట్టి చాకిరీ చేపించుకుంటున్న యాజమాన్యాలు






కమలాపూర్ (తెలంగాణ వాణి ప్రతినిధి) కష్టపడి పీజీ, డిగ్రీలు చేసిన తగిన జీతం ఇవ్వకుండా వెట్టిచాకిరి చేయించుకుంటున్న ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలను కమలాపూర్ మండల కేంద్రం లోని మరియు మండల పరిధిలోని ప్రైవేట్ పాఠశాలలో పని చేసే ఉపాధ్యాయులు చీదరించుకుంటున్నారు. విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేస్తూ ప్రైవేట్ స్కూల్ లో పని చేసే విద్యార్థ్వతలు ఉన్నా కూడా కనీస వేతనం ఇవ్వకుండా మా ఉసురు పోసుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే విద్యార్థులకు కనీస సౌకర్యాలు కూడా కల్పించకుండా స్కూల్ వ్యాన్ లో విద్యార్థులను కుక్కి కుక్కి తీసుకుపోతున్నారని వ్యాన్ ఫీజు, స్కూల్ ఫీజు, టై, బెల్ట్, షూస్, బుక్స్, ఫీజులని ఇలా అనేక రకాలుగా అధికంగా విద్యార్థుల తల్లి దండ్రుల దగ్గర నుండి అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల రక్తం తాగుతున్న ప్రవేట్ యాజమాన్యాలపై విద్యాధికారులు తగిన చర్య తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరియు కొన్ని ప్రైవేట్ పాఠశాలల కు పర్మిషన్ లేకున్నా సీబీఎస్సి సెలబస్ ఉందంటూ అలాగే అనేక రకాల సౌకర్యాలు కల్పిస్తామని, తమ స్కూల్లో క్వాలిఫైడ్ టీచర్స్ ఉన్నారని విద్యార్థుల తల్లిదండ్రులకు నమ్మబలికి, పిల్లలు తమ స్కూల్ లో అడ్మిషన్ తీసుకునే వరకు ఒకలా అడ్మిషన్ తీసుకున్నాక ఒకలా ప్రవర్తిస్తూ విద్యార్థులను మోసం చేస్తూ వారి యొక్క భవిష్యత్ కి తూట్లు పొడిచే ప్రయత్నం ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు చేస్తున్నారని కొంతమంది అభిప్రాయపడుతున్నారు. విద్యాధికారులు ఇప్పటికైనా కళ్లు తెరిచి మామూళ్ల మత్తులో ఉండకుండా ప్రైవేట్ పాఠశాలలను, పర్యవేక్షించి ప్రభుత్వపరంగా ఉండేటువంటి నియమ నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలను సీజ్ చేయాలని అట్టీ యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు పెట్టాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# ఎల్లారెడ్డి ఆస్పత్రిని సందర్శించిన కాయకల్ప బృందం



ఎల్లారెడ్డి (తెలంగాణ వాణి ప్రతినిధి) కాయకల్ప కార్యక్రమంలో భాగంగా ఎల్లారెడ్డి ఏరియా ఆసుపత్రి ని కాయకల్ప బృందం సందర్శించారు.. ఈ కార్యక్రమంలో ఆసుపత్రికి సంబంధించిన స్త్రీ, పురుషుల విభాగం, కాన్పుకు సంబంధించిన, ఆపరేషన్స్, ఫార్మసీ, ఆరోగ్యశ్రీ విభాగాలను,ఆసుపత్రి పరిస లను సందర్శించి, రికార్డులను పరిశీలించి హర్షశీ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రొఫెసర్ డాక్టర్ యాదయ్య మరియు సహాయక అడ్వైసర్ నక్వాస్, డా.శిబినాథ్ సద్నేష్ నర్సింగ్ ఆఫీసర్ మౌనిక ప్రియదర్శిని, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రవీంద్రమోహన్, డా. శ్రీనివాస్ , డా. దిలీష్ మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఖానాపూర్ నూతన మున్సిపల్ చైర్‌పర్సన్




నిర్మల్ (తెలంగాణ వాణి ప్రతినిధి) ఖానాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన అంకం మౌనిక శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్‌తో పాటు పలువురు కౌన్సిలర్లు కలెక్టర్‌కు పూలమొక్కను అందజేసి, శాలువాతో సన్మానించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఖానాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా చైర్‌పర్సన్ సమర్ధవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బొప్పారపు సత్యవతి, గుమ్ముల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద ప్రజలకు ఉచితంగా మెరుగైన వైద్య సేవలు

### ప్రజలకు ఆరోగ్య భరోసా కల్పించింది. రొయ్యూరు గ్రామ పంచాయతీ సర్పంచు కావిరి అర్జున్



ఏటూరునాగారం (తెలంగాణ వాణి) గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఏటూరు నాగారం మండలం రోహిర్ గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ కావిరి అర్జున్ మాట్లాడుతూ మంత్రి సీతక్క ఆదేశాలు వారి పూర్తి సాకారంతో న్యూ వన్ అపోలో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ (ఏటూరునాగారం) అజార హాస్పిటల్ (వరంగల్) సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరం గ్రామ ప్రజలకు ఆరోగ్య భరోసా కల్పించిందనీ గ్రామ పంచాయతీ సర్పంచ్ కావిరి అర్జున్ అన్నారు. ఈ శిబిరానికి పెద్ద సంఖ్యలో గ్రామస్తులు హాజరై వైద్య సేవలను వినియోగించుకున్నారు. రోగులకు సాధారణ వైద్య పరీక్షలతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ముఖ్యంగా పరీక్షలను ఉచితంగా నిర్వహించడం విశేషం. అదనంగా థైరాయిడ్, కొలస్ట్రాల్ వంటి ముఖ్యమైన రక్తపరీక్షలు కూడా ఉచితంగా నిర్వహించి ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచారు. ఈ సందర్భంగా డాక్టర్ వివేక్ నరసింహ,డాక్టర్ నీరజ పొన్నాల,డాక్టర్ శ్రీరాం మహేష్ పాల్గొని రోగులను పరిశీలించి తగిన వైద్య సూచనలు అందించారు వారి సేవలు గ్రామ ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా నిలిచాయి. కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కావిరి అర్జున్ ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. హాస్పిటల్ మేనేజ్‌మెంట్ తరపున పున్నం రాజకుమార్,కుల్లా అనిల్ కుమార్ సమన్వయం చేపట్టారు. గ్రామ ప్రజలు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు మరింతగా నిర్వహించాలని నిర్వాహకులను కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడంలో ఈ మెగా వైద్య శిబిరం ఆదర్శంగా నిలిచింది. నిరుపేద ప్రజలకు ఉచితంగా మెరుగైన చికిత్స అందించిన వైద్యులు,సిబ్బంది, నిర్వాహకులు సహకరించిన గ్రామ ప్రజాప్రతినిధులకు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## నైపుణ్యంతోనే ఉజ్వల భవిష్యత్తు

## జిల్లా కలెక్టర్ రాజార్షి షా




ఆదిలాబాద్ ( తెలంగాణ వాణి ప్రతినిధి ) యువత నైపుణ్యాలను పెంపొందించుకుని ఆధునిక ప్రపంచంలో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా సూచించారు. శుక్రవారం స్థానిక రిమ్స్ ఆడిటోరియంలో 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఆధునిక నైపుణ్యాభివృద్ధి అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత కాలం పూర్తిగా సాంకేతిక ఆధారితమైందని, కంప్యూటర్ యుగంలో ప్రతిభతో పాటు నైపుణ్యాలకు అత్యంత ప్రాధాన్యత ఉందన్నారు. జిల్లాలోని యువత తమ సామర్థ్యాలను పరిమితం చేసుకోకుండా ప్రపంచవ్యాప్తంగా లభిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని, దాన్ని సాధించేందుకు క్రమశిక్షణతో, ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువతలో ఉన్న ప్రతిభను వెలికితీసి, ఉపాధి అవకాశాలకు అనుసంధానం చేయడమే ప్రభుత్వం చేపట్టిన 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' ముఖ్య ఉద్దేశమని తెలిపారు. నైపుణ్యాభివృద్ధి ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు విస్తృతంగా లభిస్తాయని, యువత ఈ అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. జిల్లా యంత్రాంగం, కళా అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో నిపుణులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివిధ రంగాల్లో ఉన్న ఉపాధి అవకాశాలను వివరించారు. ముఖ్యంగా ఐటీ, సేవా రంగం, స్వయం ఉపాధి రంగాల్లో రాణించేందుకు అవసరమైన నైపుణ్యాలు, శిక్షణా మార్గాలను స్పష్టంగా వివరించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఉద్యోగ అవకాశాలను గుర్తించడం, ఇంటర్వ్యూ నైపుణ్యాలు, డిజిటల్ స్కిల్స్‌పై వివరించారు. ఉట్నూర్ ఐ టి ఐ లో లెజర్ కటింగ్ ద్వారా తయారు చేసిన బహుమతి కలెక్టర్ అందజేసినారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ డా. జై సింగ్ రాథోడ్, జిల్లా ఇంటర్మీడియెట్ అధికారి గణేష్ జాదవ్, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, ఎస్సీ కార్పొరేషన్ ఈడి ఎం. మనోహర్ రావు, మైనార్టీ సంక్షేమ అధికారి కలీం, యువజన క్రీడల అధికారి జక్కుల శ్రీనివాస్. ఉట్నూర్ ఐ టి ఐ ప్రిన్సిపాల్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు



నిర్మల్, ఏప్రిల్:24(తెలంగాణ వాణి ప్రతినిధి) జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మరియు జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి వినూత్న ఆదేశాల మేరకు మండలంలో అక్కపూర్ మరియు ముతాపూర్ గ్రామాలలో గ్రామ బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమము బాలల పరిరక్షణ విభాగం అధికారి దేవి మురళి జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ శైలజ మరియు సామాజిక కార్యకర్త కరుణశ్రీ పాల్గొనడం జరిగింది. బాల్యవివాహాలు అరికట్టడం బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడం పిల్లలందరూ క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేటట్టు చూడడం తదితర విషయాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ విషయంలో ఆయా గ్రామాల కార్యదర్శి మరియు సర్పంచుల ఆధ్వర్యంలో తీర్మానం చేయడం జరిగింది.

## గంజాయి పై ఉక్కుపాదం - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

### గత రాత్రి జిల్లా వ్యాప్తంగా 60 సస్పెక్ట్ షీటర్లు, రౌడీషీటర్ల పై గంజాయి తనిఖీలు

### గంజాయి వినియోగదారులకు డి-అడిక్షన్ సెంటర్ల ద్వారా చికిత్స అందించేందుకు చర్యలు



ఆదిలాబాద్ ( తెలంగాణ వాణి ప్రతినిధి ) జిల్లాను గంజాయి రహితంగా మార్చేందుకు కఠిన చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఈ మేరకు గత రాత్రి జిల్లా వ్యాప్తంగా ప్రధానంగా గంజాయి కేసులలో ఉన్నటువంటి రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లపై ప్రత్యేకంగా గంజాయి తనిఖీలు నిర్వహించారు. మొత్తం 60 మందిని తనిఖీ చేయగా, ఇందులో గంజాయి సేవించిన 15 వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగింది. రౌడీ షీటర్లు సస్పెక్ట్ షీటర్లు గంజాయి కి దూరంగా ఉండాలని, లేనియెడల వారిపై మరింత కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రజలు గంజాయికి దూరంగా ఉండాలని, ముఖ్యంగా యువత మాదకద్రవ్యాల బారిన పడకూడదని ఎస్పీ సూచించారు. గంజాయి వినియోగం వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా కుటుంబం, సమాజంపై తీవ్రమైన ప్రతికూల ప్రభావం చూపుతుందని తెలిపారు. గంజాయి పండించిన, వర్తకం చేసిన, వినియోగించిన, రవాణా చేసిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అలాగే రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్లు గంజాయి వ్యాపారం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్రమ మాదకద్రవ్యాలపై పోలీస్ శాఖ నిరంతరం నిఘా ఉంచి, ఇలాంటి కార్యకలాపాలను పూర్తిగా నిర్మూలించే దిశగా కృషి చేస్తుందని తెలిపారు. ఇదివరకే గంజాయి పండించిన వ్యక్తులకు ప్రభుత్వ పథకాలు అందకుండా సిఫార్సులు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలు మోసగాళ్ల చేతిలో మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. గంజాయి బారిన పడిన వ్యక్తులను తిరిగి సాధారణ జీవితంలోకి తీసుకురావడానికి డి-అడిక్షన్ సెంటర్ల ద్వారా చికిత్స అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యుల సహకారం అత్యంత అవసరమని, వారు ముందుకు వచ్చి తమ కుటుంబ సభ్యులను పునరావాస కేంద్రాలకు పంపిస్తే పోలీసులు పూర్తి సహకారం అందిస్తారని సూచించారు. జిల్లా వ్యాప్తంగా గంజాయి వినియోగాన్ని గుర్తించేందుకు 25 గంజాయి పరీక్ష కిట్లను వినియోగిస్తున్నామని ఎస్పీ వివరించారు. ఈ కిట్ల ద్వారా త్వరితగతిన తనిఖీలు నిర్వహించి చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో గంజాయి వ్యాపారం, వినియోగం పూర్తిగా నిర్మూలించే దిశగా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తుందని, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం అందించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## ప్రతి ఇంటి సమాచారం నమోదు...

## మన అందరి ప్రథమ కర్తవ్యం

### జనగణనలో ప్రజలంతా పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలి

### కలెక్టర్ చిత్రా మిశ్రా




కరీంనగర్ (తెలంగాణ వాణి) మన జనాభా గణన -- మన అభివృద్ధి"అనే నినాదంతో జనాభా గణన 2027కు సంబంధించి ఏర్పాటు చేసిన అవగాహన ఫ్లెక్సీలను జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా శు క్రవారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫ రెన్స్ హాల్ వద్ద ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లా డుతూ, జనాభా గణన దేశంలో అతిపెద్ద ప్రజల భాగస్వామ్య కార్యక్రమమని పేర్కొన్నారు. ప్రతి ఇంటి సమాచారం నమోదు చేసుకోవడం అందరి ప్రథమ కర్తవ్యం అని స్పష్టం చేశారు. ప్రజలంతా పెద్ద ఎత్తున ఈ ప్రక్రియలో భాగస్వాములు కావాలని కోరారు. జనాభా గణన తొలి దశ మే 11 నుంచి జూన్ 9 వరకు నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ దశలో ఎన్యూమరేటర్లు ఇండ్ల జాబితా, గణన చేపడతారని వివరించారు. దీనికి ముందు ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు ప్రజలు స్వీయ గణన (సెల్ఫ్ ఏనుమేరేషన్ ) చేయాలని సూచించారు. దీనికోసం (ంవ.ఎవఅంబం.శ్రశీజ. ఱఅ) వెబ్‌సైట్‌ను సందర్శించి స్వీయ గణన ఐడి పొందాలని తెలిపారు. అనంతరం ఇంటికి వచ్చే ఎన్యూమరేటర్లకు ఆ ఐడిని తెలియజేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కలెక్టరేట్‌కు వచ్చే ప్రజలు, సందర్శకులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జనాభా గణన విజయవంతా నికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా సహకరించాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రణాళిక అధికారి రాం దత్తా రెడ్డి,జిల్లా సెన్సస్ అధికారి తిరుపతి పాల్గొ న్నారు.

## "కారు" సర్కార్ లా

## కర్షకుల చోర్ చేస్తే సహించేది లేదు

### సీఎం రేవంత్ రెడ్డి పాలనలో అన్నదాతలకు "హస్తం" నేస్తం.

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు.



కోరుట్ల (తెలంగాణ వాణి) "కారు" సర్కార్ లా కట్టింగుల పేరుతో కర్షకుల చోర్ చేస్తే తెలంగాణ రాష్ట్రం లో సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ చూస్తూ ఊరుకోదని అన్నదా తలకు "హస్తం"నేస్తం ఉంటుం దని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. కోరుట్ల మండలం లోని సంగెం,నాగులపేట, మోహన్ రావు పేట,చిన్న మెట్ పల్లి,గుమ్లాపూర్, యూసుఫ్‌నగర్ గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభిశీచారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కట్టింగుల పేరుతో అన్నదాతలను దగా చేసిందని కానీ నేడు రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతు పక్షపాతి అని అన్నదాతలకు ఇబ్బంది కలిగిన ఆదుకుంటుందన్నారు. తూకంలో మోసం చేసినా, రైతులకు ఎలాంటి అన్యాయం జరిగిన ఊరుకోబోమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంజిరెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొంతం రాజం,ఆయా గ్రామాల సర్పంచులు,జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేశం గౌడ్,శంకర్ గౌడ్,రంజిత్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకటేశం గౌడ్,ఇబ్రహీంపట్నం మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎల్లాల వెంకటరెడ్డి,డైరెక్టర్ బూస రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి పట్ల సంతాపం తెలిపిన:ఎంపీ రవిచంద్ర

### ఇది ముమ్మాటికి కాంగ్రెస్ హత్యే

### కార్మికులకి ఇచ్చిన హామీ లను నెరవేర్చాలని డిమాండ్



వరంగల్ (తెలంగాణ వాణి) ఆర్టీసీ నర్సంపేట బస్ డిపోలో పని చేస్తున్న డ్రైవర్ శంకర్ గౌడ్ అకాల మృతి పట్ల బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సిందిగా డిమాండ్ చేస్తూ ఆర్టీసీ కార్మికులు సమ్మె బాట పట్టారన్నారు.కాంగ్రెస్ సర్కార్ ఏర్పడి రెండున్నరేళ్లు కావస్తు న్నా హామీలు అమలు చేయకపోవడం శోచనీయమ ని ఒక ప్రకటనలో ఎంపీ పేర్కొన్నారు.సమ్మె కారణంగా ఆర్టీసీ బస్సులు ఎక్కడకక్కడ ఆగిపోవడంతో ప్రయాణీకులు, విద్యార్థులు,చిరు వ్యాపారు లు,రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎంపీ రవిచంద్ర ఆందోళన వ్యక్తం చేశారు.సమ్మె మరింత ఉధృతమయితే పరిస్థితులు అధ్వాన్నంగా మారేటట్టు కనిపిస్తున్నాయని, ఈ సమస్యను తక్షణమే పరిష్క రించాల్సిందిగా ఎంపీ రవి చంద్ర కోరారు. నిండు ప్రాణాలు కోల్పోయిన శంకర్ గౌడ్ కుటుంబ సభ్యులకు సముచిత రీతిలో పరిహారం చెల్లించి ఆదుకోవాల్సిందిగా ఎంపీ వద్దిరాజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు.

# ఆర్టీసీ కార్మికుల సమ్మె కు సంపూర్ణ మద్దతు తెలిపిన బీఎస్పీ



హుజురాబాద్:ఏప్రిల్ 24 (తెలంగాణ వాణి) గత మూడు రోజులుగా ఆర్టీసీ కార్మికులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వారి న్యాయమైన డిమాండ్ల కోసం చేస్తున్న సమ్మెకు హుజురాబాద్ నియోజకవర్గం లోని బహుజన్ సమాజ్ పార్టీ బిఎస్పి నాయకులు ఆర్టీసీ డిపో వద్ద దీక్షలో పాల్గొని సంపూర్ణ మద్దతును ప్రకటించారు.ఈ సందర్భంగా బీఎస్పీ నాయకులు మాట్లా డుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన 32 డిమాండ్ల లో ప్రధానంగా మూడు డిమాండ్లు:ఆర్టీసీ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయాలని,ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,ఆర్టీసీ కార్మికులకు ఇవ్వవలసిన పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా వరంగల్ జిల్లా నర్సంపేట్ డిపోలో గురువారం అమరుడైన ఆర్టీసీ కార్మికులు శంకర్ గౌడ్ మృతికి ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు.వారి కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్గ్రేషి యా,కుటుంబంలో ఒకరికి ప్రభుత్వంలో ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ దొడ్డే సమ్మయ్య,జిల్లా ఉపా ధ్యక్షులు గిన్నారపు మహేందర్,హుజరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జిలు వేల్పుల మల్లేష్,డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు) నియోజకవర్గ అధ్యక్షులు మంద సమ్మయ్య,ఎమ్మెల్యే ఎంపీ కంటెస్టెంట్ అభ్యర్థి మారపల్లి మొగిలయ్య,రామ్ శ్రీనివాస్,మొలుగూరి రమేష్, ఆకునూరి అచ్యుత్,మామిం డ్ల మల్లయ్య యాదవ్, ప్రవీణ్,మీడియా/ సోషల్ మీడియా ఇన్చార్జ్ మంద జగన్ తదితరులు పాల్గొన్నారు.

# సిటిజన్ ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తాం..

- ట్రాఫిక్ నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలి - డీజీపీ బీ శివధర్ రెడ్డి
- రుద్రంగిలో నూతన పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి డీజీపీ,ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో కలిసి శంకుస్థాపన



**వేములవాడ/రుద్రంగి ఏప్రిల్ 24) :** రాష్ట్రంలో సిటిజన్ ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తామని డీజీపీ బీ శివధర్ రెడ్డి తెలిపారు.రుద్రంగి మండల కేంద్రంలో రూ.2 కోట్ల 50 లక్షలతో ఎకరం స్థలంలో ఆధునిక హంగులతో నూతన పోలీస్ స్టేషన్ నిర్మాణానికి డీజీపీ బీ శివధర్ రెడ్డి,ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్,ఎస్పీ మహేష్ బి గితేతో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా డీజీపీ బీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ..మావోయిజం అంతమైందని స్పష్టం చేశారు.రాష్ట్ర పోలీసింగ్ లో నూతన మార్పులు తీసుకువస్తామని వెల్లడించారు.ప్రజల కేంద్రగానే సేవలు అందించేలా పోలీసులకు శిక్షణ ఇస్తామని,అదే స్థాయిలో విస్తృత సేవలు అందిస్తామని తెలిపారు.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలని,ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,కార్లలో ప్రయాణించేవారు సీటు బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు.ప్రతి ద్విచక్ర వాహనదారుడు తమ కోసం..తమ కుటుంబ సంక్షేమం కోసం హెల్మెట్ ధరించాలని పేర్కొన్నారు.హత్యలు,ఇతర కారణాలతో రాష్ట్రంలో ఎక్కువ మరణాలు జరగడంలేదని,రోడ్డు ప్రమాదాల్లోనే వేలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారని వివరించారు.ద్విచక్ర వాహనదారులు ఇంటి నుంచి బయటకు వచ్చిన తర్వాత తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు.పౌరులు బాగుంటే రాష్ట్రం.. దేశ అభివృద్ధి సాధ్యమని,ఇందులో భాగంగానే అరైవ్.. అలైవ్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని వెల్లడించారు.వేములవాడ పట్టణంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం ఉన్న నేపథ్యంలో వేములవాడలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్,మహిళా పోలీస్ స్టేషన్,అలాగే భీమారంలో పోలీస్ స్టేషన్ మంజూరుకు కృషి చేస్తానని,రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తున్నానని తెలిపారు.వేములవాడ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ విశేష కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.నిత్యం ప్రజల మధ్య ఉంటూ అండగా ఉంటున్నారని చెప్పారు.

# ఆర్టీసీ కార్మికుల సమస్యల పట్ల పాలకుల నిర్లక్ష్యం

### ఎవరు పాలించినా మాకు చావే దిక్కైతాంది

### ఆర్టీసీ కార్మికుల ఆవేదన

తెలంగాణ ఆర్టీసీ కార్మికులు రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మెను ప్రారంభిస్తున్న సందర్భంగా తెలంగాణ ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు నిర్వహించిన మీడియా సమావేశంలో జర్నలిస్టు అసలు మీ డిమాండ్లు ఏమిటి అని సదరు నాయకులను ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వానికి మేము ఎలాంటి ప్రత్యేకమైన డిమాండ్లు పెట్టలేదు,గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన ఎనికల మానిఫెస్టో లో ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలనే అమలు చేయాలని అడుగుతున్నామని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటిపోయి మూడో సంవత్సరానికి వెళ్తున్నప్పటికీ మానిఫెస్టో లో ఇచ్చిన హామీల గురించి ప్రభుత్వం వైపు నుండి కనీస స్పందన కరువైందని,అందువల్లనే తాము నిబంధనల మేరకు సమ్మె నోటీస్ ను అందచేసి సమ్మెలోకి వెళు తున్నామని ప్రకటించారు.ఆర్టీసీ కార్మికుల సమ్మె రెండో రోజునే నర్సంపేట డిపోకు చెందిన కోల శంకర్ గౌడ్ పెట్రోలు పోసుకుని బలవన్మరణానికి గురైన సంఘటనతో పాటు పలుచోట్ల ఆర్టీసీ కార్మికులు ఆత్మహత్యా ప్రయత్నాలు చేస్తున్న సంఘటనలు ఆర్టీసీ కార్మికులు,వారి కుటుంబాలనే కాదు యావత్ తెలంగాణ సమాజాన్ని ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఏ పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న ఆర్టీసీ కార్మికుల శ్రమను దోపిడీ చేస్తూ,కార్మికుల న్యాయమైన హక్కులను పరిరక్షించకపోవడం దుర్మార్గమని,పాలకులుగా ఎవ్వరున్నా వారి కార్మిక వ్యతిరేక చర్యలవల్ల కార్మికులు ఆత్మబలిదానాలు చేసుకోవడం జరుగుతుందని,కార్మికుల ఆత్మ బలిదానాలకు ప్రభుత్వమే పూర్తిబాధ్యత వహించవలసి ఉంటుందని హుజూరాబాద్ డిపో ఆర్టీసీ ఐకాస చైర్మన్ ఠాకూర్ శివదయాల్ సింగ్ హెచ్చరించారు.గత బి.ఆర్.ఎస్.ప్రభుత్వంలో కూడా ఆర్టీసీ కార్మికులు దీర్ఘకాలంగా చేసిన సమ్మె సందర్భంగా కూడా కొందరు కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే దశాబ్దాల కాలంగా పరిష్కరించబడని అనేక సమస్యలు పరిష్కారానికి నోచుకుంటాయని భావించిన తెలంగాణ ప్రాంత ఆర్టీసీ కార్మికులు తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పోషించిన పాత్ర చారిత్రాత్మకమైనది. తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసీ కార్మికులు అనేక నష్టాలకు గురయ్యారు.పోలీసు కేసులను ఎదుర్కొని జైలు పాలయ్యారు.తెలంగాణ సబ్బండ వర్గాల ప్రజల ఉద్యమంతో ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడ్డ ప్రభుత్వం పదేళ్ల పాటు పాలన చేసినప్పటికీ ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైంది.ఆర్టీసీ కార్మికులు దాదాపు రెండు నెలలు చేసిన సమ్మెపై అప్పటి బి.ఆర్.ఎస్.ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది.అంతేకాదు ఆప్రభుత్వం ఆర్టీసీలో కార్మిక సంఘాలను నిషేధించి,అప్రజాస్వామిక చర్యలకు పాల్పడింది.ఈ లోగా 2023 లో శాసన సభ ఎన్నికలు రావడం,ఆ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఆర్టీసీ కార్మికులను బి.ఆర్.ఎస్.పార్టీ ఏ సమస్యల్లో మోసం చేసిందో,తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తె,ఆ సమస్యలను తమ ప్రభుత్వం పరిష్కరిస్తుందని ఎన్నికల సభల్లో చెప్పడమే కాదు తన ఎన్నికల మానిఫెస్టో లో ఆర్టీసీ కార్మికులకు భరోసా కల్పించింది.ఆ ఎన్నికల్లో నూటికి నూరు శాతం ఆర్టీసీ కార్మికులు కాంగ్రెస్ పార్టీ పక్షాన నిలిచి,ఆ పార్టీ అధికారంలోకి రావడంలో కీలకపాత్రను నిర్వహించారు. అంతేకాదు కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని కల్పించి,అమలుపరుస్తున్న పథకం విజయవంతంగా కొనసాగడంలో ఆర్టీసీ కార్మికుల పాత్రను ఎవ్వరు విస్మరించలేనిది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళు గడిచిపోయినప్పటికీ ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో అలసత్వాన్ని చూపుతూ వచ్చింది.బి.ఆర్.ఎస్.,కాంగ్రెస్ ప్రభుత్వాలు కూడా ఆర్టీసీ కార్మికుల పట్ల చూపిన సవతి తల్లి ప్రేమలో తేడాలేదని కార్మికులు గ్రహించారు.అందులో భాగంగానే ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటై చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను నలభై రోజుల ముందే ప్రభుత్వం ముందు పెట్టి సమ్మె నోటీస్ ను అందచేసింది.ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను వెంటనే ప్రారంభించి కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని,30శాతం ఫిట్మెంట్ తో 2021 వేతన సవరణను అమలు చేయాలని,అలాగే 2025 వేతన సవరణను వెంటనే అమలు చేయాలని,కార్మిక సంఘాలపై ఉన్న ఆంక్షలను తొలగించి,గుర్తింపు సంఘం కోసం ఎన్నికలను నిర్వహించాలన్న డిమాండ్ల తో సహా పన్నెండు ప్రధాన డిమాండ్లను పరిష్కరించాలని ఆర్టీసీ ఐకాస ప్రభుత్వాన్ని కోరింది.ఆర్టీసీ కార్మికులు ఇచ్చిన సమ్మె నోటీసు ను ప్రభుత్వం తేలికగా తీసుకోవడంవల్లనే ఆర్టీసీ కార్మికులు విధిలేనిపరిస్థితిలో సమ్మె లోకి వెళ్లడం,రవాణా వ్యవస్థ స్తంభించి,సాధారణ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సర్వత్రా వినిపిస్తుంది.కేవలం ఒక్క ఆర్టీసీ కార్మికుల విషయంలోనే కాదు,తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరుగుతున్న అనేక సంఘటనల విషయంలో కూడా పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని,పాలనవిషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బి.ఆర్.ఎస్.ప్రభుత్వం మార్గంలోనే పయనిస్తుందన్న విమర్శలు కూడా జోరందుకున్నాయి.ఈ రెండు ప్రభుత్వాలకు పెద్ద తేడా ఏమీ లేదని కూడా అంటున్నారు.ప్రజాస్వామ్య బద్దంగా ప్రజాపాలన అందిస్తున్నామని చెప్పుకుంటున్న ప్రభుత్వానికి ఆర్టీసీ కార్మికులు,వారి కుటుంబాలు ప్రజల్లో భాగస్వాములేనని గుర్తుకు రాకపోవడం ఆశ్చర్యంగా ఉంది.ఇప్పటికైనా ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను పరిష్కరించే దిశగా అడుగులు వేసి,ప్రజా రవాణా సౌకర్యాన్ని అడ్డంకులు లేకుండా నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ప్రభుత్వం సత్వర చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు..



- ఆవునూరి సమ్మయ్య
- ఫ్రీలాన్స్ జర్నలిస్ట్

# రాష్ట్రంలో నిబంధనలకు విరుద్ధంగా అక్రిడిటేషన్ల జారీకి కుట్ర

- జీవో 252 బుట్ట దాఖలు చేస్తున్న సమాచార శాఖ
- పెద్ద పత్రికలకు ఉదారత చిన్న పత్రికలపై వేటు
- జీవో ఇష్టం వచ్చినట్లు మార్చే అధికారం ఎవరిచ్చారు?
- జీవో ప్రకారం అక్రిడిటేషన్లు ఇవ్వకపోతే న్యాయపోరాటం తప్పదు
- డబ్ల్యూజేఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్



కరీంనగర్ (తెలంగాణ వాణి) రాష్ట్రంలో జర్నలిస్టులకు సంబంధించి అక్రిడిటేషన్ల జారీ ప్రక్రియ పూర్తి నిబంధనలకు విరుద్ధంగా జరుగుతోందని వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్ ఒక ప్రకటనలో ఆరోపించారు. అక్రిడిటేషన్ల జారీకి సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన జీవో 252 అపహాస్యం పాలవుతుందని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఒక సంఘానికి సంబంధించిన నేతల ఒత్తిళ్లకు తలవొగ్గిన సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు సాక్షాత్తు ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను తుంగలో తొక్కడం ఎంత మేరకు సమర్థనీయం కాదన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ కార్యాలయం జారీ చేసే అక్రిడిటేషన్లకు సంబంధించి జరిపిన సమావేశాలలో ప్రభుత్వ జీవోకు విరుద్ధంగా నిర్ణయాలు జరిగాయని, జీవోకు విరుద్ధంగా జారీ చేసే అక్రిడిటేషన్ల ప్రక్రియను అడ్డుకొని తీరుతామని ఆయన హెచ్చరించారు. అక్రిడిటేషన్ జీవో కచ్చితంగా అమలు చేయాల్సి ఉండగా, అందులో మార్పులు చేర్పులు చేసే అవకాశం, అధికారం రాష్ట్రస్థాయి అక్రిడిటేషన్ కమిటీకి, సమాచార శాఖ కమిషనర్ కు, మీడియా అకాడమీ చైర్మన్ కు లేదని కరుణాకర్ స్పష్టం చేశారు.అలా మార్పులు చేసే అవకాశం లేనప్పుడు రాష్ట్రస్థాయి అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో జీఓకు విరుద్ధంగా నిర్ణయాలు ఎందుకు జరిగాయని ఆయన ప్రశ్నించారు.రాష్ట్రంలో అక్రిడిటేషన్ల ప్రక్రియ జీవో ఎంఎస్ 252 ఆధారంగానే జరుగుతున్నదా? అలా అయితే,ఏబీసీ/ పీఆర్జీఐ/ ఆర్ఎన్ఐ ఆమోదిత సర్క్యులేషన్ సర్టిఫికేట్లు లేని పెద్ద, మధ్యతరహా, వార్తాపత్రికలకు అక్రిడిటేషన్లు ఎలా మంజూరు చేయబడుతున్నాయని, దీనిపై సమాధానం చెప్పాల్సిన బాధ్యత సమాచార శాఖ అధికారుల పైనే ఉందన్నారు.జీవో ఎంఎస్ 252లో పేర్కొన్న మార్గదర్శకాల ప్రకారం,పెద్ద పత్రికల కేటగిరిలోని దిన పత్రికలు ఏబీసీ/ పీఆర్జీఐ/ ఆర్ఎన్ఐ సర్క్యులేషన్ సర్టిఫికేట్ సమర్పించకపోతే, ఏ ప్రాతిపదికన వాటికి అక్రిడిటేషన్లు ఇవ్వబడుతున్నాయో స్పష్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు.పెద్ద, మధ్యతరహా వార్తా పత్రికలతో పోలిస్తే చాలా తక్కువగా అక్రిడిటేషన్లు పొందుతున్న చిన్న వార్తా పత్రికలకు మాత్రమే సదరు జీఓను వర్తింప చేయడం చిన్న పత్రికలకు తీవ్ర అన్యాయం చేసినట్లేనని ఆయన అన్నారు.జీవో ఎంఎస్ 252లో పేర్కొన్న విధంగా సర్క్యులేషన్ 25000 కంటే ఎక్కువ ఉంటే ఏబీసీ/పీజీఆర్ఐ/ఆర్ఎన్ఐ ఆమోదిత ధృవీకరణ పత్రం తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుందన్నారు. సదరు జీవోను ఉల్లంఘిస్తూ, అక్రిడిటేషన్ కమిటీ పెద్ద మరియు మధ్యతరహా వార్తాపత్రికలకు అక్రిడిటేషన్లను ఆమోదించి నట్టుగా తమకు సమాచారం ఉందన్నారు.జీవో ఎంఎస్ 252ను ఉల్లంఘించి, దానికి వ్యతిరేకంగా ఆమోదాలు ఇచ్చే అధికారం అక్రిడిటేషన్ కమిటీకి ఉందా? అని ఆయన ప్రశ్నించారు. జీఓ ఎంఎస్ 252లో పేర్కొన్న విధంగా సర్క్యులేషన్ సర్టిఫికేట్‌ను ధృవీకరించుకోకుండా, పెద్ద మరియు మధ్యతరహా వార్తాపత్రికలకు ఏ ప్రాతిపదికన అక్రిడిటేషన్ ఇస్తున్నారని ప్రశ్నించారు. కొన్ని పెద్ద, మధ్యతరహా వార్తాపత్రికలు డీఏవీపీ/సీబీసీలో అతి తక్కువ సర్క్యులేషన్‌ను చూపిస్తూ, సమాచార శాఖలో మాత్రం ప్రకటనల రేట్లు, అక్రిడిటేషన్ ప్రయోజనాల కోసం అంతకు పెద్ద సంఖ్యలో సర్క్యులేషన్ వివరాలు చూపిస్తున్నాయన్నారు. రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాల ఏజెన్సీలకు వేర్వేరు సర్క్యులేషన్‌ను చూపిస్తూ మోసం చేస్తున్న పత్రికల విషయంలో సమాచార శాఖ నిబంధనలు ఎందుకు పాటించడం లేదని ఆయన అన్నారు.

# నైపుణ్యాభివృద్ధితో యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు

## - జిల్లా కలెక్టర్ అంకిత్

**భద్రాద్రి** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ వారం కార్యక్రమాలలో భాగంగా పాల్వంచలో శుక్రవారం నవ ఒకేషనల్ లో నైపుణ్యాభివృద్ధి అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ కేంద్రంలో జరుగుతున్న కార్యకలాపాలను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వివిధ వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ పొందుతున్న మహిళలు, పురుషులతో కలెక్టర్ ప్రత్యక్షంగా మట్లాడి వారికి అందుతున్న శిక్షణ నాణ్యత, శిక్షణ కాలవ్యవధి, శిక్షణ అనంతర ఉపాధి అవకాశాలు, ఉత్పత్తుల మార్కెటింగ్ విధానాలు, ఆదాయ సాధన అవకాశాలపై వివరాలు తెలుసుకున్నారు. శిక్షణార్థుల అభిప్రాయాలను తెలుసుకుని, శిక్షణను మరింత ఫలప్రదంగా నిర్వహించేలా సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా 2010లో స్థాపించబడిన “నవ భారత్ వొకేషనల్ ఇనిస్టిట్యూట్” ద్వారా పరిసర ప్రాంతాల పేద యువతకు వెల్డింగ్, ఎలక్ట్రికల్, ఫిట్టర్, సోలార్ టెక్నీషియన్ వంటి వృత్తి విద్యా కోర్సుల్లో నాణ్యమైన ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు అధికారులు వివరించారు. ఇప్పటివరకు 2200 మందికి స్టైఫండ్‌తో కూడిన శిక్షణ అందించగా, ప్రస్తుత సంవత్సరంలో 80 మందికి శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించామని తెలిపారు. శిక్షణ పొందిన అభ్యర్థులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమలతో పాటు ప్రైవేటు సంస్థల్లో, అలాగే విదేశాల్లో కూడా ఉపాధి పొందడం గర్వకారణమని కలెక్టర్ అన్నారు .

కొంతమంది స్వయం ఉపాధి ద్వారా తమ జీవనోపాధిని స్థిరపరచుకోవడం ప్రోత్సాహకరమని అన్నారు. అనంతరం నిర్వహించిన అవగాహన సదస్సులో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో వృత్తి విద్య కు ఉన్న ప్రాధాన్యతను యువత సరిగా అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సంప్రదాయ విద్యతో పాటు వృత్తి నైపుణ్యాలు కలిగి ఉంటేనే ఉద్యోగ అవకాశాలు విస్తృతంగా లభిస్తాయని తెలిపారు. కేవలం డిగ్రీలు పొందడం సరిపోదని, ఉద్యోగ రంగం అవసరాలకు అనుగుణంగా ప్రాక్టికల్ స్కిల్స్‌ను అభ్యసించడం అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు. ప్రస్తుతం పరిశ్రమలు, సర్వీస్ రంగాలు నైపుణ్యంతో కూడిన సిబ్బందిని కోరుకుంటున్నాయని, వెల్డింగ్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్, ఫిట్టింగ్, సోలార్ టెక్నాలజీ, మెషిన్ ఆపరేషన్, డిజిటల్ సర్వీసులు వంటి రంగాల్లో శిక్షణ పొందిన వారికి మంచి డిమాండ్ ఉందన్నారు. ఈ కోర్సులు తక్కువ కాలంలో నేర్చుకునే వీలుతో పాటు త్వరగా ఉపాధి పొందే అవకాశం కల్పిస్తాయని తెలిపారు. వృత్తి విద్య కేవలం ఉద్యోగాలకు మాత్రమే పరిమితం కాకుండా స్వయం ఉపాధికి కూడా బలమైన మార్గం చూపుతుందని అన్నారు. శిక్షణ పొందిన యువత చిన్న స్థాయిలో యూనిట్లు ప్రారంభించి క్రమంగా వ్యాపారాలను విస్తరించుకోవచ్చని, దీనివల్ల ఇతరులకు కూడా ఉపాధి అవకాశాలు సృష్టించవచ్చని, ప్రపంచ స్థాయిలో జపాన్, రష్యా వంటి దేశాలు వృత్తి విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ పారిశ్రామిక అభివృద్ధి సాధిస్తున్నాయని, అదే విధంగా మన దేశంలో కూడా నైపుణ్యాభివృద్ధి ద్వారా ఆర్థిక పురోగతిని సాధించవచ్చని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్ పథకాలను యువత పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు.

ప్రభుత్వం అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలు, పథకాలను సమర్థవంతంగా వినియోగించుకుని యువత స్వయం ఉపాధి సాధించి ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. చేతివృత్తులకు గౌరవం పెంచుకుని చిన్న స్థాయిలో ప్రారంభించిన వ్యాపారాలను క్రమంగా అభివృద్ధి చేసుకుంటే మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక సదుపాయాలతో ఏటీసీ కేంద్రాల ద్వారా వృత్తి విద్యా కోర్సుల్లో నైపుణ్యం సాధించేలా విస్తృత కార్యక్రమాలు చేపడుతోందని, సంప్రదాయ కోర్సులతో పాటు సోలార్ ఎనర్జీ, డిజిటల్ టెక్నాలజీ, ఆధునిక సాంకేతిక రంగాల్లో శిక్షణ పొందడం ద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు పొందవచ్చని సూచించారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు కలెక్టర్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు ప్రదానం చేయడంతో పాటు, చేతివృత్తుల ద్వారా గత నెలలో సాధించిన ఆదాయానికి గుర్తింపుగా చెక్కులను అందజేశారు.



## 15 ఏళ్ల తర్వాత రీఎంట్రీ ఇస్తున్న

# సమీరా రెడ్డి

టాలీవుడ్‌లో 'జై చిరంజీవ', 'అశోక్' తదితర సినిమాలతో భారీ క్రేజ్ సంపాదించుకున్న అందాల భామ సమీరా రెడ్డి... బాలీవుడ్ లో కూడా పలు చిత్రాల్లో మెరిసింది. అయితే, పెళ్లి తర్వాత తన కుటుంబం కోసం ఆమె సినిమాలకు దూరమైంది. ఇప్పుడు ఆమె సెకండ్ ఇన్నింగ్స్ కు సిద్ధమైంది. సుమారు 15 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత వెండితెరపైకి రీఎంట్రీ ఇస్తుండటం విశేషం. 2014లో వివాహం తర్వాత సినిమాలకు దూరమైన సమీరా రెడ్డి, ఇప్పుడు సంజయ్ దత్ ప్రధాన పాత్రలో నటిస్తున్న 'ఆఖ్రీ సవాల్' చిత్రంతో సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభిస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత అభిజీత్ మోహన్ వారంగ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మూవీలో ఆమె ఒక పవర్‌ఫుల్ పాత్రలో కనిపిస్తారు. ఇకపై రొటీన్ కమర్షియల్ పాత్రల కంటే నటనకు ఆస్కారం ఉన్న అర్థవంతమైన పాత్రలే చేస్తానని ఆమె స్పష్టం చేశారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ప్రయాణం నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రం మే 8న విడుదల కానుంది. ఇందులో సంజయ్ దత్ ప్రొఫెసర్‌గా నటిస్తుండగా, మిథున్ చక్రవర్తి కుమారుడు నమాశి చక్రవర్తి ఒక విద్యార్థి పాత్రను పోషిస్తున్నాడు. ఇందిరా గాంధీ హత్య తర్వాతి పరిణామాలు, బాబ్రీ మసీదు కూల్చివేత వంటి కీలక చారిత్రక అంశాలను చూపించనున్నారు.




# టేకాఫ్ కాదు... టేకోవరే

## 'గాయపడ్డ సింహం' చిత్రంపై మేకర్స్ ధీమా

విలక్షణ నటులు తరుణ్ భాస్కర్, జేడీ చక్రవర్తి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న కొత్త చిత్రం 'గాయపడ్డ సింహం' (జీపీఎస్) విడుదలకు సిద్ధమైంది. ఈ సినిమాను మే 1న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా, విడుదలకు కేవలం ఏడు రోజులు మాత్రమే మిగిలి ఉందంటూ ఒక ఆసక్తికరమైన కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. "7 రోజుల్లో.. టేకాఫ్ కాదు టేకోవర్... గుర్తుందిగా... థియేటర్లలో మాత్రమే" అనే టీజింగ్ క్యాప్షన్‌తో రిలీజ్ చేసిన ఈ పోస్టర్ సోషల్ మీడియాలో ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా వస్తున్న పోస్టర్లు, ట్యాగ్‌లైన్లు సినిమాపై అంచనాలను పెంచుతున్నాయి. ముఖ్యంగా, "నవ్వకండి! ఇది సీరియస్ మ్యాటర్!" అనే మరో ట్యాగ్‌లైన్ కూడా క్యూరియాసిటీని రేకెత్తిస్తోంది. కశ్యప్ శ్రీనివాస్ రచన, దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కుతోంది. సప్త అశ్వ, జీ స్టూడియోస్ బ్యానర్లపై కల్యాణ చక్రవర్తి మంతెన, భాను కిరణ్ ప్రతాప, విజయ్ కృష్ణ లింగమనేని, ఉమేష్ కుమార్ బన్సల్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. విభిన్నమైన కథాంశంతో వస్తున్న ఈ సినిమా కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# నితిన్ కొత్త సినిమా ఫిక్స్..

## – సితార బ్యానర్‌లో 'మిరాయ్' బ్యూటీతో జోడీ!

వరుస పరాజయాలతో సతమతమవుతున్న యంగ్ హీరో నితిన్, ఈసారి పక్కా కమర్షియల్ హిట్ కొట్టాలనే పట్టుదలతో ఉన్నాడు. చాలా కథలను తిరస్కరించిన తర్వాత, నితిన్ ఒక కొత్త దర్శకుడి ఫ్యామిలీ డ్రామాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. సితార ఎంటర్టైన్మెంట్స్ ఈ సినిమాను నిర్మించనుంది. ఈ నెలాఖరులో ఈ చిత్రం పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభం కానుంది. 'అశోకవనంలో అర్జున కల్యాణం', 'మిరాయ్' చిత్రాలతో ఆకట్టుకున్న రితికా నాయక్ ను ఈ సినిమాలో కథానాయికగా ఎంపిక చేసినట్టు సమాచారం. వరుణ్ తేజ్ సినిమాలతో బిజీగా ఉన్న ఆమెకు నితిన్ సినిమా మరో క్రేజీ ఆఫర్ అని చెప్పొచ్చు. ఇది ఒక స్వచ్ఛమైన ఫ్యామిలీ డ్రామా అని సమాచారం. నితిన్ గతంలో 'అ ఆ' వంటి ఫ్యామిలీ ఎంటర్టైనర్లతో భారీ విజయాలు అందుకున్న నేపథ్యంలో, ఈ సినిమాపై అంచనాలు పెరిగాయి.



# 'ప్రతిఛాయ' మూవీ రివ్యూ!



పొలిటికల్ థ్రిల్లర్ డ్రామాకి సంబంధించిన సినిమాలను తెరకెక్కించడంలో మలయాళ మేకర్స్ ఎప్పటికప్పుడు తమ ప్రత్యేకతను చాటుతూనే వెళుతున్నారు. ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ సినిమాల తరువాత, పొలిటికల్ థ్రిల్లర్ సినిమాలను ఉత్కంఠ భరితంగా ఆవిష్కరించడంలో వాళ్లు ఎప్పటికప్పుడు తమదైన ముద్ర వేస్తూనే ఉన్నారు. అలా వాళ్లు రూపొందించిన సినిమానే 'ప్రతిఛాయ'. నివిన్ పౌలీ కథానాయకుడిగా, మార్చి 26న విడుదలైన ఈ సినిమా, ఈ రోజు నుంచే 'జియో హాట్ స్టార్'లో తెలుగులోను అందుబాటులోకి వచ్చింది. కేరళ ముఖ్యమంత్రి వర్గీస్ (బాలచంద్ర మీనన్)పై అనేక ఆరోపణలు ఉంటాయి. అయినా ప్రతిపక్ష పార్టీలకు చిక్కకుండా ఆయన తెలివిగా చక్రం తిప్పుతూ వెళుతుంటాడు. ఆయన పెద్ద కొడుకు 'టోబిన్' తండ్రి తరువాత ముఖ్యమంత్రి కావాలనే ఆశలతో ఉంటాడు. చిన్నకొడుకు జాన్ (నివిన్ పౌలీ)ఐటీ రంగంలో ఉంటాడు. ఒక అవినీతి కేసు నుంచి వర్గీస్ బయటపడినందుకు ఆ కుటుంబమంతా హ్యాపీగా ఉంటుంది. (అదే సమయంలో నిషా రామచంద్రన్ అనే యువతి మీడియా ముందుకు వస్తుంది. ఒక పనిపై తాను ముఖ్యమంత్రి సాయం కోరగా, తనని ఆయన లైంగింకంగా వేధించాడని ఆరోపిస్తుంది. ఆయన నిజస్వరూపం తనకి మాత్రమే తెలుసునని అంటుంది. దాంతో రాష్ట్రంలో గందరగోళ వాతావరణం ఏర్పడుతుంది. వర్గీస్ తన పదవికి రాజీనామా చేస్తాడు. తీవ్రమైన మనోవ్యధను అనుభవించిన ఆయన, ఆ రాత్రే చనిపోతాడు. తన తండ్రి గురించి జనం చెడుగా చెప్పుకోవడం .. దానిని తమకి అనుకూలంగా మార్చుకుని ముఖ్యమంత్రి సీట్లో కూర్చోవడానికి కొందరు ప్రయత్నించడం జాన్ గమనిస్తాడు. తన తండ్రిపై ఆరోపణలు చేసిన నిషా రామచంద్రన్ ఎవరు? ఆమెతో ఈ నాటకం ఆడించిన సూత్రధారులు ఎవరు? తన తండ్రిని వాళ్లు టార్గెట్ చేయడానికి కారణం ఏమిటి? అనే విషయాలను తెలుసుకోవడం కోసం జాన్ రంగంలోకి దిగుతాడు. అప్పుడు అతనికి తెలిసే నిజాలేమిటి? అనేది కథ.

రాజకీయాలలో నెగ్గుకురావడం అంత తేలికైన విషయం కాదు. కేవలం ప్రతిపక్షం నుంచి మాత్రమే కాదు, సొంత పార్టీ వైపు నుంచి కూడా ప్రమాదాలు పొంచి ఉంటాయి. ఇక వీధిలోనే కాదు .. ఇంట్లోనే శత్రువులు ఉంటారు. ఏ సమయంలో ఎటువైపు నుంచి ఎవరు దెబ్బతీస్తారనేది అంచనా వేయడం కష్టమనే చెప్పాలి. ఇక్కడ నింద వేయడానికి నిమిషం పడితే, నిజాన్ని నిరూపించడానికి జీవితకాలం పడుతుంది. అలాంటి రాజకీయాల చుట్టూ అల్లుకున్న కథ ఇది.

సాధారణంగా రాజకీయాలలో వారసుల పోరు కూడా ఉంటుంది. అధికారం కోసం ఎంతకు తెగించడానికైనా వారసులు వెనుకాడరు. కానీ ఈ సినిమాలో హీరో తన తండ్రిపై పడిన అపనిందను తొలగించడానికి తాను అధికారంలోకి రావాలని అనుకుంటాడు. ఆ సమయంలో ఆయనకి ఎదురయ్యే పరిణామాలు ఎలాంటివి? అనే అంశంపై అందరిలో ఆసక్తిని రేకెత్తిస్తూ ఈ కథ ముందుకు వెళుతుంది. ఈ కథలో ఒక వైపున పొలిటికల్ వార్ జరుగుతూ ఉంటే, మరో వైపున రవి మాధవ్ ట్రాక్ ను టచ్ చేస్తూ వెళుతుంటారు. ముఖ్యమంత్రికి .. రవి మాధవ్ కి గల సంబంధం ఏమిటా అనేది దర్శకుడు చాలా సేపు సస్పెన్స్ లో పెట్టాడు. ఆ తరువాత ఆ పాత్రను పూర్తిస్థాయిలో తెరపైకి తీసుకొచ్చిన తీరు ఆకట్టుకుంటుంది. కొత్త ప్రాజెక్టులకు సంబంధించిన ఫైళ్లు .. వాటి వెనుక దాగిన కుట్రలు ఎలా ఉంటాయనేది చూపించిన విధానం సహజత్వానికి దగ్గరగా అనిపిస్తుంది. రాజకీయాలలో ఎలాంటి నిందలు వచ్చిపడినా, తిరిగి పూర్వ వైభవాన్ని సంపాదించుకోవచ్చు. కానీ లైంగిక వేధింపులకు సంబంధించిన నిందపడితే మాత్రం ఇక కోలుకోవడం ఉండదు అంటూ ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేసే తీరు, ఈ సినిమా మొత్తానికి కలిపి చెప్పిన 'కీ' డైలాగ్ అనుకోవచ్చు. లైంగిక వేధింపులకు సంబంధించిన ఆరోపణలు వచ్చినప్పుడు, ఇంట్లో వాళ్లను నమ్మించడమే కష్టమనే విషయాన్ని చూపించిన విధానం మెప్పిస్తుంది. ఈ కథలో తండ్రీ కొడుకుల ఎమోషన్ ఉంది .. భార్యాభర్తల ఎమోషన్ ఉంది .. అయితే వాటి శాతం చాలా తక్కువ. 80 శాతం రాజకీయాల చుట్టూనే ఈ కథ తిరుగుతుంది.

పార్టీలు .. ప్రెస్ మీట్లు .. మీడియా హడావిడి .. పోలీస్ హంగామా ఎక్కువగా కనిపిస్తాయి. ఎలాంటి వినోదపరమైన అంశాలకు అవకాశం లేకుండా, పూర్తిస్థాయి రాజకీయాలతో కూడిన ఈ సినిమా ఫ్యామిలీ ఆడియన్స్ కి ఎక్కడం కష్టమే. పొలిటికల్ డ్రామాలను ఇష్టపడేవారికి ఈ సినిమా నచ్చే ఛాన్స్ ఉంది. నివిన్ పౌలి .. షర్ఫుద్దీన్ .. బాలచంద్ర మీనన్ నటన ఆకట్టుకుంటుంది. అన్ అగస్టీన్ .. సబితా ఆనంద్ నటన కూడా ఆకట్టుకుంటుంది. ఫొటోగ్రఫీ .. నేపథ్య సంగీతం .. ఎడిటింగ్ ఫరవాలేదు. దర్శకుడిగా ఉన్ని కృష్ణన్ తాను అనుకున్న కంటెంట్ ను క్లారిటీతోనే తెరకెక్కించాడు. కాకపోతే కథలోనే ఎలాంటి కొత్తదనం లేకుండా రొటీన్ గా సాగుతుంది.

# 'బాహుబలి 2'

## రికార్డు బద్దలు..

### ఇండియన్ బాక్సాఫీస్ వద్ద 'ధురంధర్ 2' ప్రభంజనం



భారతీయ సినీ చరిత్రలో మరో కొత్త అధ్యాయం లిఖించబడింది. లెజెండరీ మూవీ 'బాహుబలి 2'ని దాటుకుని 'ధురంధర్ 2' చిత్రం మరో మెట్టు పైకి ఎగబాకింది. మార్చి 19న విడుదలైన ఈ సినిమా, బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టిస్తూ తాజాగా ఒక అరుదైన మైలురాయిని అధిగమించింది. ప్రపంచవ్యాప్తంగా రూ.1,812 కోట్లకు పైగా వసూళ్లు సాధించి, అత్యధిక వసూళ్లు రాబట్టిన భారతీయ చిత్రాల జాబితాలో రెండో స్థానానికి దూసుకెళ్లింది. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన 'బాహుబలి 2: ది కన్‌క్లూజన్' చిత్రం సుమారు రూ.1,810 కోట్ల వసూళ్లతో ఇన్నేళ్లుగా రికార్డుల రారాజుగా కొనసాగింది. ఈ అసాధారణ రికార్డును సమీప భవిష్యత్తులో ఏ సినిమా కూడా అధిగమించలేదని ట్రేడ్ పండితులు భావించారు. అయితే, వారి అంచనాలను తలకిందులు చేస్తూ 'ధురంధర్ 2' ఈ రికార్డును బద్దలు కొట్టింది. విడుదలైన మొదటి రోజు నుంచే అద్భుతమైన వసూళ్లతో దూసుకుపోతున్న ఈ చిత్రం, తాజాగా 'బాహుబలి 2' లైఫ్‌టైమ్ గ్రాస్‌ను దాటి సినీ వర్గాలను ఆశ్చర్యపరిచింది. ప్రస్తుత ట్రేడ్ నివేదికల ప్రకారం భారత సినీ చరిత్రలో అత్యధిక వసూళ్లు సాధించిన టాప్ 5 చిత్రాల జాబితాలో మార్పులు చోటుచేసుకున్నాయి. చైనా వసూళ్లతో కలిపి సుమారు రూ.2,000 కోట్లకు పైగా వసూళ్లతో 'దంగల్' అగ్రస్థానంలో కొనసాగుతోంది. తాజాగా రూ.1,812 కోట్లతో 'ధురంధర్ 2' రెండో స్థానంలో నిలవగా, రూ.1,810 కోట్లతో 'బాహుబలి 2' మూడో స్థానానికి పరిమితమైంది. ఈ జాబితాలో 'పుష్ప 2' (రూ.1,742 కోట్లు), 'ఆర్ఆర్ఆర్' (రూ.1,300 కోట్లు) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. 'ధురంధర్ 2' ఇంకా థియేటర్లలో విజయవంతంగా ప్రదర్శించబడుతుండటంతో దాని తుది వసూళ్లు మరింత పెరిగే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## ఆ సీన్ చేస్తున్నప్పుడు చాలా అసౌకర్యంగా అనిపించింది..

### - ముద్దు సన్నివేశంపై కాజోల్ వ్యాఖ్యలు



బాలీవుడ్ నటి కాజోల్ తన మూడు దశాబ్దాల కెరీర్‌లో మొదటిసారి తన 'నో కిస్సింగ్' పాలసీని పక్కనబెట్టి వార్తల్లో నిలిచారు. తన ఓటీటీ డెబ్యూ సిరీస్ 'ద ట్రయల్' కోసం ఈ నిబంధనను అతిక్రమించి, సహనటుడు జీషూ సేన్ గుప్తాతో కిస్ సీన్‌లో నటించి అందరినీ ఆశ్చర్యపరిచారు. తాజాగా ఒక యూట్యూబ్ పాడ్‌కాస్ట్‌లో కాజోల్ మాట్లాడుతూ, ఆ సన్నివేశం చిత్రీకరించేటప్పుడు తాను అనుభవించిన మానసిక సంఘర్షణను బయటపెట్టారు. "ఆ సీన్ కేవలం శృంగారం కోసం పెట్టింది కాదు. కథా పరంగా ఆ పాత్రలోని భావోద్వేగాలను పండించడానికి అది చాలా అవసరం. అందుకే కథ విన్నప్పుడు ఓకే చెప్పాను. కానీ సెట్స్‌కి వెళ్ళాక చాలా అసౌకర్యంగా అనిపించింది. చివరి నిమిషంలో 'ఇది చేయను' అని చెప్పేద్దామని అనుకున్నాను. కానీ వృత్తిధర్మం కోసం నా ఇబ్బందిని పక్కనబెట్టి నటించాను" అని ఆమె వివరించారు. 1999లో హీరో అజయ్ దేవగణ్‌ను ప్రేమ వివాహం చేసుకున్న కాజోల్‌కు నైసా, యుగ్ అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు. పెళ్లయిన తర్వాత కూడా నటనలో తనదైన ముద్ర వేస్తున్నారు.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com